


19 వ వసంతంలోకి ...

సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

బుధవారం 25 ఫిబ్రవరి 2026 పేజీలు 11


## రోడ్డు ప్రమాదాల నివారణకు

# పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస ( ట్రాఫిక్ ) జోయెల్ డేవీస్,జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ రమేష్,డి.ఆర్.ఓ. వెంకటాచారిలతోకల్సి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని రోడ్డు భద్రతపై సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై తీసుకోవల్సిన అంశాలపై ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో గత సంవత్సరం జరిగిన రోడ్డు ప్రమాదాలపై ట్రాఫిక్ పోలీసు అధికారులు ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్‌కు వివరించారు. అధిక శాతం ప్రమాదాలు,వాహన డ్రైవర్ల నిర్లక్ష్యం,అతివేగం,డ్రంక్ అండ్ డ్రైవ్,హెల్మెట్ లేని ప్రయాణం,మొబైల్ వాడకంవల్లనే జరుగుతున్నట్లు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు భద్రత నివారణలో భాగంగా పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మౌళిక సదుపాయాలు,బ్లాక్ స్పాట్ల పరిశీలన,స్టాప్ లైన్ మార్కింగ్,ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, సైన్ బ్రిడ్జిలు,పాదాచారుల భధ్రతపై సంబంధిత అధికారులు తగిన నివేదికలను మిగతా 2లో

# అభివృద్ధిపై ఎమ్మెల్యే సమీక్ష



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ మంగళవారం యూసుఫ్‌గూడాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో +ఎవీజ మరియు జల మండలి అధికారులతో కీలక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల పురోగతి, మౌలిక సదుపాయాల కల్పన మరియు ప్రజల సమస్యల పరిష్కారంపై సుదీర్ఘంగా చర్చించారు. సమావేశ ముఖ్యాంశాలు: అధికారుల భాగస్వామ్యం: ఈ సమీక్షలో జీహెచ్ఎంసీ మరియు జల మండలికి చెందిన ఎస్ఈ విజయ్ కుమార్, ఈఈ వెంకటనారాయణ, డిసిలు సురేష్, జగన్, వాణి శ్రీ, ఈఈ లాల్ సింగ్, జీఎం సతీష్ కుమార్, వివిధ సర్కిళ్ల ఉ+వీలు, మేనేజర్లు పాల్గొన్నారు. అభివృద్ధి పనుల పురోగతి: నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న పనుల నాణ్యతను పరిశీలించి, వాటిని నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారం: స్థానిక ప్రజల అవసరాలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ, మౌలిక సదుపాయాల మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పనుల నాణ్యత విషయంలో రాజీ పడకూడదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు

## సమిష్టి కృషితోనే స్పోర్ట్స్ మీట్ విజయవంతం

- సైబరాబాద్ సీపీ డా.ఎం. రమేష్
- "-క్రీడల్లో రాణించాలి.. ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి."



మాదాపూర్,మేజర్ న్యూస్ : పోలీసు సిబ్బంది విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అదే సమయంలో వ్యక్తిగత జీవితంలో ఆర్థిక క్రమశిక్షణతో మెలగాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ సూచించారు. ఈ నెల 18వ తేదీ నుంచి 21 వరకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన '4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్--2026' విజయవంతం కావడానికి కృషి చేసిన సిబ్బందిని ఆయన అభినందించారు. గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఆడిటోరియంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో, పోటీల్లో పతకాలు సాధించిన క్రీడాకారులను సీపీ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. స్పోర్ట్స్ మీట్ విజయవంతం కావడంలో అన్ని విభాగాల మిగతా 2లో




# మెహదీపట్నం, లంగర్ హౌస్, టోలిచౌకిలో పర్యటించిన ఎండీ అశోక్ రెడ్డి

## కొనసాగుతున్న జలమండలి.. బస్తీ బాట



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): "జలమండలి.. బస్తీ బాట..!" కార్యక్రమం భాగంగా గోల్కొండ జోన్ పరిధిలోని నానల్ నగర్ చౌరస్తా వద్ద సీవరేజ్ మరమ్మత్తు పనులను ఎండీ అశోక్ రెడ్డి పరిశీలించారు. ఈ ప్రాంతంలో హోటళ్లు, వాణిజ్య సముదాయాలు ఘనపదార్థాలు సీవరేజ్ లైన్లలో వదలడంతో మ్యాన్ హోళ్ళు తరచూ పొంగడం జరుగుతుంది. దానివల్ల ట్రాఫిక్ ఆటంకం ఏర్పడుతుంది. ఎప్పటికప్పుడు డీ-సిల్టింగ్ పనులు చేపట్టినా.. శాశ్వత పరిష్కారం ఖచ్చితంగా గుర్తించలేకపోయారు. ఈ నేపథ్యంలో జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మంగళవారం ఆ ప్రాంతాన్ని సందర్శించి.. నానల్ నగర్ నుంచి మెహిదీపట్నం వైపుగా ఉన్న మ్యాన్ హోళ్ళను అధికారులతో కలిసి పరిశీలించారు. ఫుట్ పాత్ అనుకుని ఉన్న మాన్ హోళ్లలోకి అక్కడక్కడ చెట్ల వేర్లు చేరి సమస్య పెంచిందని గుర్తించారు. దీంతో తాత్కలిత చర్యగా చెట్ల వేర్లను తొలగించి ధ్వంసమైన మ్యాన్ హోళ్ళను పునర్నిర్మాణం చేయాలని సూచించారు. అలాగే శాశ్వత పరిష్కరానికి ఈ ప్రాంతాల్లోని సీవరేజ్ లైన్లను సమీపంలోని జోన్-3 ట్రంక్ మెయిన్ కు మళ్ళించడానికి.. ప్రాజెక్టు అధికారులతో సమన్వయం చేస్తూ సీవరేజ్ నెట్‌వర్క్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే, సమీపంలోని హోటళ్లకు సిల్ట్ ఛాంబర్ నిర్మాణానికి నోటీసులు జారీ చేయాలని సూచించారు. అనంతరం లంగర్ హౌజ్, అంబేద్కర్ నగర్ లో



తాగునీటి సరఫరాపై స్థానికులతో మాట్లాడిన ఎండీ.. ప్రశాంత్ నగర్ లో కలుషిత నీటి ఫిర్యాదు పరిష్కార పనులను అధికారులతో సమీక్షించారు.

**లిజోన్స్-3 పనుల పరిశీలన...** కోర్ సిటీలో మురుగునీటి వ్యవస్థ ఆధునీకరణకోసం చేపట్టిన జోన్-3 సీవరేజ్ నెట్వర్క్ ప్రాజెక్ట్ పురోగతిలో ఉన్న పనులను, లంగర్ హౌజ్, టోలీ చౌకి ప్రాంతంలో పరిశీలించారు. లక్ష్మీనగర్ నాలా, ప్రశాంత్ నగర్, హుడా పార్క్ వద్ద నిర్మాణదశలో ఉన్న పనులను టన్నెలింగ్ పనులను పరిశీలించిన ఎండీ.. వీటితోపాటు జీహెచ్ఎంసీ రెయిన్ వాటర్ డ్రయిన్ సైతం ఏకకాలంలో నిర్మించేలాగా జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడాలని అధికారులకు సూచించారు. పనులు ముగిసిన వెంటనే ఎప్పటికప్పుడు రోడ్డు పునర్నిర్మాణం పనులు చేపట్టాలని, నివాస ప్రాంతాల్లో చేపడుతున్న టన్నెలింగ్ పనులలో సరైన రక్షణ చర్యలు చేపట్టాలని, తగు రీతిలో బారికేటింగ్ ఏర్పాటు చేయాలని చెప్పారు. అనంతరం లక్ష్మీ నగర్ నాలా వద్ద జలమండలి ఐఎన్ డీని సందర్శించారు. ఐఎన్ డీ ప్రాంగణంలో చెత్తాచెదారం తొలగించి శుభ్రంగా ఉండేలాగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇక్కడినుంచి అంబర్ పేట్ వరకు వెళ్ళే ఎన్ఎస్ మెయిన్ సీవరేజ్ పైపు లైనును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్ వినోద్ భార్గవ, సీజీఎం ప్రభు, జీఎంలు శ్రీను నాయక్, ఎస్ కుమార్, ఓఅండ్ఎం, ప్రాజెక్టు అధికారులు పాల్గొన్నారు.

# ఈశ్వరిబాయి ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం : మంత్రి వివేక్ వెంకటస్వామి




రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 24 : తల్లిదండ్రులను, మహనీయులను మర్చిపోవద్దని, వారి ఆశయాలను జీవితంలో ఆచరించాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, ఈశ్వరిభాయి మెమోరియల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఈశ్వరిభాయి 35వ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఈశ్వరి బాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఐఎఎస్ అధికారి జేబీ రాజుకు ఈశ్వరిభాయి మెమోరియల్ అవార్డును మంత్రి వివేక్ వెంకటస్వామి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "జేబీ రాజు చిన్నప్పటి నుంచి పేదల కోసం ఎల్లప్పుడు పోరాడిన వ్యక్తి ఇలాంటి వారిని సమాజం గౌరవించాలన్నారు . ఈశ్వరిభాయి ఎంతో మంది మహిళలకు ఆదర్శప్రాయురాలని అంబేద్కర్ ఆశయాలతో పాఠశాలను స్థాపించి విద్యా సేవలు అందించారని పేర్కొన్నారు. డబ్బు ముఖ్యం కాదని పేదలకు మంచి వైద్యం అందించాలనే లక్ష్యంతో గీతా నర్సింగ్ హోమ్‌ను ప్రారంభించారని తెలిపారు. బుద్ధిజం ఒక ధైర్యమని, ఎవరైనా అణచివేయాలని ప్రయత్నించినా భయపడొద్దని ఆయన పిలుపునిచ్చారు. "అంబేద్కర్, ఈశ్వరిభాయి వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు . జేబీ రాజు లాంటి వ్యక్తులు మన కమ్యూనిటీలో కరువైపోయారని ఆయనను రోల్ మోడల్‌గా తీసుకొని యువత ముందుకు రావాలని ఆకాంక్షించారు. మాజీ మంత్రి గీతా రెడ్డి మాట్లాడుతూ. వివేక్ వెంకటస్వామి దయ, నిజాయితీ గల నాయకుడని ప్రశంసించారు. "పదవిలో ఉన్నా లేకున్నా ప్రజల మేలు కోరే వ్యక్తి అని ఒకే కుటుంబం నుంచి మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు ఉండటం విశేషమన్నారు. మినీ ట్యాంక్‌బండ్ వద్ద ఈశ్వరిభాయి విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని, బుద్ధవిహార్‌లో అంబేద్కర్ విగ్రహంతో పాటు ఆమె విగ్రహాన్ని కూడా ప్రతిష్ఠించనున్నట్లు వెల్లడించారు. నటుడు గగన్ మాలిక్ మాట్లాడుతూ.. తాను చేపట్టిన యాత్రలో భాగంగా హైదరాబాద్‌కు వచ్చానని, ఆ యాత్రకు మంత్రి వివేక్ వెంకటస్వామి చేసిన సహాయం అభినందనీయమన్నారు. ఈశ్వరిభాయి వంటి మహనీయులు అరుదుగా ఉంటారని వ్యాఖ్యానించారు. అవార్డు గ్రహీత జేబీ రాజు మాట్లాడుతూ. రెండు రాష్ట్రాల మారుమూల ప్రాంతాల నుంచి ప్రజలు హాజరవడం ఆనందదాయకమని అన్నారు. కార్మిక లోకానికి, తెలంగాణ ప్రజలకు గుడిసెల వెంకటస్వామి రాజకీయ పితామహుడని కొనియాడారు. ఆయన వారసత్వాన్ని వివేక్ వెంకటస్వామి సమర్థంగా కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.

# కోఠి డిఎంహెచ్ఎస్ చౌరస్తా వద్ద అరైవ్-ఆలైవ్ సేఫ్ట్ క్యాంపెయిన్‌లో పాల్గొన్న ట్రాఫిక్ ఏ.సి.పి. మోహన్

అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్: సుల్తాన్‌బజార్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఇమ్మాన్యుయేల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం కోఠి డిఎంహెచ్ఎస్ చౌరస్తా వద్ద "అరైవ్ అలైవ్ రోడ్డు సేఫ్ట్ క్యాంపెయిన్-2026 కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రాఫిక్ ఏ.సి.పి. మోహన్ పాల్గొని









ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరు తప్పకుండా రోడ్డు ప్రమాదాల బారినుంచి బయటపడాలంటే హేల్మేట్‌ను ధరించాలని, వాహనం వెనుక కూర్చొన్నవారుసైతం హెల్మేట్‌ను ధరిస్తే,ఆకస్మాత్తుగా జరిగే ప్రమాదాలనుంచి సునాయాసంగా ప్రమాదంనుంచి బయటపడవచ్చన్నారు. తాగి వాహనాలను నడిపితే, చేతులారా ప్రాణపాయస్థితికి గురికావల్సి వస్తుందని, తాగి డ్రైవింగ్ చేస్తే, జైలుకు పోవల్సిందేనని ఆయన హెచ్చరించారు. వాహనాదారులు తప్పకుండా హెల్మేట్‌ను ధరించాలని, సీట్ బెల్ట్‌ను పెట్టుకోవాలని, ట్రాఫిక్ సిగ్నల్‌వద్దనున్న మార్కింగ్‌లను దాటవద్దని,డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పట్టుబడవద్దని ఆయన వారికి తగిన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ ఇమ్మాన్యూయల్,ఆర్.ఐ. సిద్దార్థ్,ఎస్.ఐ. జానీ పాషతోపాటు ట్రాఫిక్ పోలీసులు,100 మంది వాహనదారులు,ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు

# పటిష్టమైన చర్యలు తీసుకోవాలి


**మొదటి పేజి తరువాయి :**అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రోడ్డు ప్రమాద బాధితులకోసం ప్రవేశపెట్టిన నగదు రహిత చికిత్సపై ఆసుపత్రుల వైద్యులు, ప్రజలకు తగిన అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. ప్రధానంగా పాఠశాలల ప్రాంతాల్లో సైన్ బోర్డులు,పేడిస్ట్రియన్ క్రాసింగ్,లైన్ మార్కింగ్‌ను స్పష్టంగా ఉండేలా తగిన చర్యలు చేపట్టాలని ఆమె సూచించారు. రోడ్డు భద్రత ప్రతి పౌరుడి బాధ్యతఅని, లైసెన్స్,హెల్మేట్ లేకుండా ప్రయాణించే వారిపై,డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై చర్యలు తప్పక తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రవాణా శాఖ రీజినల్ మేనేజర్ సుధా పరిమళ ప్రసంగిస్తూ బస్టాప్‌ల దగ్గర ,పండ్ల వ్యాపారులు ఇతర అనధికార ఆక్రమణలవల్ల రద్దీ ఏర్పడుతుందని, పండ్ల వ్యాపారులను నియమించి వెండింగ్ జోన్లకు తరలించాలని ఆమె జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ సమావేశంలో ఆర్.ఎం. టి.సి. సుధా పరిమళ, ఈ.ఈ. ఆర్. అండ్ బి., ఎన్.హెచ్. శ్రవణ్‌కుమార్, జిల్లా పశు సంక్షేమ అధికారి డా. ప్రవీణ్‌కుమార్,ఆర్డీవోలు తదితరులు పాల్గొన్నారు.

# సమిష్టి కృషితోనే స్పోర్ట్స్ మీట్ విజయవంతం



**మొదటి పేజి తరువాయి :** సిబ్బంది శక్తి వంచన లేకుండా సమిష్టిగా కష్టపడ్డారని గుర్తు చేశారు. క్రీడల్లో పాల్గొన్న సిబ్బంది ఎటువంటి గాయాలు లేకుండా క్షేమంగా వారివారి యూనిట్లకు తిరిగి వెళ్లడం సంతోషకరమన్నారు. భవిష్యత్తులో జరగబోయే అన్ని క్రీడల్లో సైబరాబాద్ పోలీసులు ఇదే ఉత్సాహంతో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడల్లో ప్రతిభ ఉన్న సిబ్బందిని గుర్తించి, వారికి తగిన శిక్షణ అందిస్తామని, తద్వారా జాతీయ స్థాయి పోటీల్లో పతకాలు సాధించేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. **వృత్తి నైపుణ్యం - కుటుంబ బాధ్యత:** సిబ్బంది తమ విధుల్లో ఉత్పాదకతను పెంచుకోవాలని, తద్వారా వారి కుటుంబ సభ్యులకు నాణ్యమైన సమయాన్ని కేటాయించే అవకాశం ఉంటుందని సీపీ పేర్కొన్నారు. నూతన సాంకేతిక నైపుణ్యాలు నేర్చుకోవాలనుకునే వారికి పోలీస్ శాఖ నుంచి పూర్తి సహకారం ఉంటుందన్నారు. తెలంగాణ పోలీస్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఎవరి దగ్గరైనా వినూత్న ఆలోచనలు ఉంటే నేరుగా తనను కలిసి నిస్సంకోచంగా చెప్పవచ్చన్నారు. **ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తం:** పోలీసు సిబ్బంది ఆర్థిక వ్యవహారాల్లో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సీపీ సూచించారు. అధిక లాభాల ఆశతో ఎక్కువ వడ్డీకి డబ్బులు పెట్టి మోసపోవద్దని, బ్యాంక్ వడ్డీ కంటే ఎక్కువ ఇస్తామనే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎవరైనా సహచర సిబ్బంది అధికంగా అప్పులు చేస్తున్నట్లు గమనిస్తే, తోటివారు వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ఏడీసీపీ షమీర్, సీఎస్‌డబ్ల్యూ ఏడీసీపీ హనుమంతరావు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వి . హనుమంతరావు




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 24 : ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలు గెలుచుకోవడాన్ని పురస్కరించుకొని సీఎం రేవంత్ రెడ్డి మాజీ ఎంపీ వి. హనుమంతరావు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వి .హనుమంతరావు మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధిక మెజార్టీతో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## మీ ఆలోచనే మీ పెట్టుబడి: వజ్ర ఆటోమేషన్ పూర్వ సీఈవో జె. శ్రీనివాసరావు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: ఒక మంచి ఆలోచన లేదా ఆవిష్కరణే నేటి కాలంలో అత్యంత విలువైన పెట్టుబడిగా మారిందని జె. శ్రీనివాసరావు, వజ్ర ఆటోమేషన్ పూర్వ కార్యనిర్వహణాధికారి పేర్కొన్నారు. మంగళవారం గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్లోని ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'ఎలక్ట్రానిక్స్ ప్యాకేజింగ్‌లో అధునాతన ధోరణులు' అనే అంశంపై నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన విద్యార్థులతో మాట్లాడారు. ఆరెంజ్ ఎకానమీ భావనను వివరిస్తూ, సృజనాత్మక ఆలోచనలు ఆర్థిక విలువగా మారే పర్యావరణ వ్యవస్థే దీనని తెలిపారు. వయస్సు, అనుభవం కంటే ఆలోచనలను ఫలితాలుగా మార్చగల సామర్థ్యమే ముఖ్యమన్నారు. మంచి ఆలోచనలుంటే నేడు పెట్టుబడిదారులు ముందుకొస్తున్నారని, విద్యార్థులు తమ భావనలను స్పష్టంగా కమ్యూనికేట్ చేయాలని సూచించారు.

సగానికి పైగా స్టార్టప్‌లు విద్యా ప్రాంగణాల నుంచే వస్తున్నాయని పేర్కొంటూ, జట్టు కృషి, సహకారం కీలకమన్నారు. వేగంగా మారుతున్న సాంకేతిక ప్రపంచంలో వెంటనే నేర్చుకుని స్పందించే సామర్థ్యం అవసరమని తెలిపారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలు పెంపొందించుకోవడానికి ఎన్పిటిఈఎల్ వంటి వేదికలను ఉపయోగించు కోవాలని సూచించారు. కార్యక్రమాన్ని ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ టి. మాధవి నాయకత్వంలో నిర్వహించగా, ప్రొఫెసర్ సీహెచ్. సుమంత్ కుమార్, డాక్టర్ ఎన్. శ్యామ్ సుందర్ సాగర్ కన్వీనర్లుగా వ్యవహరించారు. ఈ ముఖాముఖిలో విద్యార్థులు చురుకుగా పాల్గొని, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక ధోరణులపై సందేహాలను నివృత్తి చేసుకున్నారు

## అనాథ వృద్ధుడికి అండగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మానవతా స్పందనకు ప్రశంసలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్‌పల్లి పాత శివాలయం వద్ద కొద్ది రోజులుగా అనాథ స్థితిలో రోడ్డుపై నివసిస్తున్న వృద్ధుడి దయనీయ పరిస్థితి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు దృష్టికి వెళ్లింది. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, సంబంధిత నాయకులకు తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, నియోజకవర్గ ఎస్సీ విభాగ అధ్యక్షులు, కూకట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బొట్టు విష్ణు ఆ వృద్ధుడిని శివనంద రీహాబిలిటేషన్ హోమ్‌కు తరలించారు. అక్కడ వృద్ధుడికి అవసరమైన వైద్య చికిత్సతో పాటు సంరక్షణ ఏర్పాట్లు చేయించారు. ఈ ఘటనపై స్థానికులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మానవతా దృక్పథాన్ని ప్రశంసించారు. బాధలో ఉన్న వారిని గుర్తించి అండగా నిలవడం ప్రజాప్రతినిధిగా ఆయన నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు."సమస్య తెలిసిన క్షణంలోనే స్పందించడం, చర్యలు తీసుకోవడం అభినందనీయం" అని పలువురు అభిప్రాయపడ్డారు. సమాజంలోని బలహీన వర్గాల సంక్షేమం పట్ల ఎమ్మెల్యే కృష్ణారావు గారి కట్టుబాటు మరోసారి స్పష్టమైందని రాజకీయ, సామాజిక వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి.

## పరిశుభ్రతపై రాజీ లేని వైఖరి ఉప కమిషనర్ చాముండేశ్వరి కఠిన తనిఖీలు





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : వివేకానంద నగర్ పరిధిలో ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఆల్విన్ కాలనీ సర్కిల్ ఉప కమిషనర్ చాముండేశ్వరి విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించారు. పరిశుభ్రత, సేవల నాణ్యత విషయంలో రాజీ లేకుండా వ్యవహరిస్తున్న ఆమె చర్యలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి.

ఇంటింటికీ జరుగుతున్న ఎస్ ఏ టి సేకరణపై ప్రత్యేక దృష్టి సారించిన ఉప కమిషనర్, వ్యక్తిగత ఎస్ ఏ టి ఆటోకు అనుసంధానించబడిన సుమారు 470 ఇళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. సేకరణ సమయపాలన, హాజరు, సేవలపై పౌరులతో నేరుగా మాట్లాడి ప్రతిరోజూ అభిప్రాయాలు తెలుసుకుంటూ వ్యవస్థ పనితీరును సమీక్షించారు.ఈ సందర్భంగా వివేకానంద నగర్‌లోని భాగ్ ఆమీర్ కాలనీలో రోడ్లపై పేరుకుపోయిన నిర్మాణ వ్యర్థాలను తక్షణమే తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా భాగ్ ఆమీర్ ప్రధాన రోడ్డు వద్ద గుర్తించిన చెత్త హాట్‌స్పాట్‌ను పూర్తిగా క్లియర్ చేయించారు. పరిశుభ్రత పరిరక్షణలో పౌరుల సహకారం కీలకం. నియమాలు పాటిస్తూ వ్యర్థాలను సరైన విధంగా అందజేయాలి" అని ఉప కమిషనర్ చాముండేశ్వరి సూచించారు.

## యాదగిరిగుట్టలోని శ్రీలక్ష్మి నర్సింహ్మాస్వామి బ్రహ్మోత్సవాల్లో భజన గీతాలు పాడిన కార్వాన్‌లోని శ్రీవిశ్వాంజనేయ భక్త సమాజం భజన మండలి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః కార్వాన్ ఆర్యసమాజ్‌లోని శ్రీసపరివార ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయంలోగల శ్రీవిశ్వాంజనేయ భక్త సమాజం భజన మండలి ప్రతినిధులు ప్రతి ఏటా యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మి నర్సింహ్మాస్వామి దేవాలయంలో జరిగే బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేకంగా ధార్మిక,సాహిత్య,సంగీత మహాసభ కార్యక్రమంలో భజన గీతాలు పాడి భక్తులందరిని ఎంతో భక్తితన్మయత్వంలో ముంచేత్తుతున్నారు. గత 56 సంవత్సరాలుగా శ్రీవిశ్వాంజనేయ భక్తసమాజం భజన మండలివారు స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంపంచుకుంటున్నారు. ఈ సందర్భంగా దేవస్థానంవారు ప్రత్యేకంగా శ్రీవిశ్వాంజనేయ భక్త సమాజం భజన మండలి గాయకులను,సంగీత కళాకారులను ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించి,ప్రశంస పత్రాన్ని,ప్రసాదాన్ని అందజేశారు. దేవస్థానం తరపున ప్రత్యేకంగా సత్కారం పొందిన భజన మండలి ప్రతినిధులు అమర్‌నాథ్,లక్ష్మణ్,అశోక్ పహిల్వాన్, గోవింద్,నర్సింహ్మా చారి తదితరులు ఉన్నారు.

## శూర్ వీర్' పాటతో సర్జరీ.. చేతివేళ్లు కాపాడిన కామినేని డాక్టర్లు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: శివాజీ చిత్ర పటానికి నెత్తుటి తిలకం దిద్దే ప్రదర్శనలో పొరపాటున అరచేయి లోతుగా కోసుకున్న యువకుడి రెండు వేళ్లను కామినేని ఆస్పత్రి డాక్టర్లు సకాలంలో సూపర్ మైక్రో సర్జరీ చేసి కాపాడారు. నగరానికి చెందిన 26 ఏళ్ల యువకుడు స్కూల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలో 'శూర్ వీర్' పాటకు ప్రదర్శన ఇస్తూ కత్తితో చేతికి గాటు పెట్టుకోవాలని ప్రయత్నించగా, కుడిచేతి చిటికెన వేలు నుంచి అరచేతి వరకు లోతుగా కోసుకుపోయింది. దీంతో రెండు వేళ్ల నరాలు, రక్తనాళాలు తెగి తీవ్ర రక్తస్రావం జరిగి వేళ్లు పనిచేయకుండా పోయాయి. తక్షణమే ఎల్బీనగర్‌లోని కామినేని ఆస్పత్రికి తరలించగా, కన్సల్టెంట్ ప్లాస్టిక్ అండ్ రికన్స్ట్రక్టివ్ సర్జన్ డా. బి. కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో శస్త్రచికిత్స నిర్వహించారు. ఆపరేటింగ్ మైక్రోస్కోప్ సహాయంతో సన్నని నరాలు, రక్తనాళాలను మరమ్మతు చేయగా, శస్త్రచికిత్స అనంతరం వేళ్లకు స్పర్శ, రక్త ప్రసరణ పునరుద్ధరించబడింది. ప్రమాదం జరిగిన వెంటనే ఆస్పత్రికి రావడం వల్ల చేతివేళ్లను కోల్పోయే ప్రమాదం తప్పిందని డా. కృష్ణ చైతన్య తెలిపారు



**IN THE COURT OF THE HONBLE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD**

O.S.NO: 469 OF 2026

Between:

1. Mrs. KanchinadhamAnju, W/o Late KanchinadhamVenkataSubba Rao, Age 63 yrsOcc Household, R/o. # 2-2-647/7, C.E Colony, Amberpet, Hyderabad.
2. Mr. Kanchinadham Avinash, S/o Late Kanchinadham Venkata Subba Rao, Age 40 yrsOcc Household R/o. # 2-2-647/7, C.E Colony, Amberpet, Hyderabad.
3. Mr. Kanchinadham Kameshwara Rao S/o Late Kanchinadham Venkata Subba Rao, Age 38 yrsOcc Household R/o. # 2-2-647/7, C.E Colony, Amberpet, Hyderabad.

……Plaintiffs

AND

1. The Tahsildar, AmberpetMandal, Hyderabad.
2. HDFC Bank, Vidya Nagar Branch, Rep by its Branch Manager, Vidya Nagar, Hyderabad.
3. All others Concerned ..Defendants

To:-

All others Concerned

This is to bring to your notice that the above-named Plaintiffs have filed SUIT FOR DECLARATION TO DECLARE THE PLAINTIFFS AS THE LEGALHEIRS OF THE DECEASED LATE KANCHINADHAM VENKATA SUBBA RAO,vide O.S. No. 469 of 2026, on the file of The XIX Junior Civil Judge, City Civil Courts At: Hyderabad, and the matter is posted on 13-03-2026 at 10:30 AM. It is hereby informed those having any claims/objection, may bring them before the court on above mentioned date failing which the matter will be heard exparte.

Sd/- **THOMAS LLOYD, GAURAV KWATRA, SHAIK ATHAR PARVEZ, T. SESHAGIRI,** Advocates
# 5-9-314/1, First Floor, St. Joseph, Cathedral, Gunfoundry, Hyderabad-1,
Cell: 9849179263

# ఏటీఎం దొంగను అరెస్ట్ చేసిన గచ్చిబౌలి పోలీసులు

## రూ.34.90 లక్షలు స్వాధీనం



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏటీఎం నగదు రవాణా వాహనం నుండి నగదు అపహరణ చేసిన కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నార్సింగి ఏసీపీ రమణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 12వ తేదీన గోపనపల్లి తండా ప్రాంతంలో ఏటీఎంలలో నగదు సరఫరా చేస్తున్న వాహనం నుంచి రూ.56 లక్షల నగదు అపహరించిన ఘటన చోటుచేసుకుందని తెలిపారు. తమకు అందిన ఫిర్యాదు మేరకు అదే రోజు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో క్రైం నం.278/2026గా ఖ/ం 306 దీచీూ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు.కాగా కేసు దర్యాప్తులో భాగంగా సంఘటన స్థల పరిశీలన, సీసీటీవీ ఫుటేజ్ సేకరణ, సాంకేతిక ఆధారాల విశ్లేషణ, సంబంధిత సిబ్బంది విచారణ చేపట్టారన్నారు. సికింద్రాబాద్ డైమండ్ పాయింట్ నివాసి అయిన నిందితుడు బడిగెరే అజిత్ కుమార్ ఏ శివ (34) సంగెం సెక్యూరిటీ ఏజెన్సీలో డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనంతపురం జిల్లా బొమ్మనహాళ్ స్వస్థలం. ఏటీఎంలో నగదు ఫిల్ చేస్తున్న సమయంలో సహచరులు వాహనం బయట ఉన్న అవకాశాన్ని ఉపయోగించుకుని అజిత్ కుమార్ వాహనాన్ని నగదుతో సహా తీసుకొని పారిపోయాడన్నారు. కొంతసేపు తోటి సిబ్బందిని మభ్యపెట్టి గద్దర్ చౌరస్తా, నల్లగండ్ల ప్రాంతాలకు వెళ్లి నగదు ఉన్న ట్రంక్ బాక్స్‌ను తీసుకుని వాహనాన్ని అక్కడే వదిలి ఆటోలో పారిపోయాడని తెలిపారు.అదే రోజు రాత్రి ఆర్టీసీ క్రాస్ రోడ్స్ ప్రాంతంలోని ఒక లాడ్జిలో సాధారణ ప్రయాణికుడిలా దిగాడన్నారు. యాక్స్ బ్లేడ్‌తో నగదు పెట్టెను తెరిచి డబ్బును బ్యాగ్‌లో పెట్టుకుని ఈనెల 13వ తేదీన అనంతపూర్‌కు వెళ్లాడు. అనంతరం బళ్లారి, బెంగళూరు, పుణే ప్రాంతాల్లో తిరుగుతూ పోలీసులను తప్పించుకునే ప్రయత్నం చేశాడన్నారు.సాంకేతిక ఆధారాలతో నిందితుడి కదలికలను ట్రాక్ చేసిన పోలీసులు ఈరోజు ఉదయం శంషాబాద్ విమానాశ్రయంలో అతన్ని అదుపులోకి తీసుకున్నామన్నారు. అదే రోజు విచారణలో అతని వద్ద నుంచి ?.34,90,000/- నగదు స్వాధీనం చేసుకుని సీజ్ పంచనామ నిర్వహించామని తెలిపారు. మిగిలిన నగదును జల్సాల కోసం వాడుకున్నట్లు నిందితుడు ఒప్పుకున్నాడని. నిందితుడిని ఈరోజు రిమాండ్‌కు తరలించామన్నారు. డ్రైవర్ల నియామకంలో నిర్లక్ష్యం వహించిన సంగం సెక్యూరిటీ ఏజెన్సీపై ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీస్ రెగ్యులేషన్ చట్టం--2005 ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సందర్భంగా ఈ కేసు దర్యాప్తులో భాగంగా అప్రమత్తంగా వ్యవహరించి నిందితుడి అనుమానాస్పద కదలికలను గమనించి పోలీసులకు సమాచారం అందించిన ఎస్‌వీఆర్ బస్ ట్రావెల్స్ డ్రైవర్ ఉమాకాంత్‌ను పోలీసులు అభినందించారు.ఈ కేసును డీసీపీ శేరిలింగంపల్లి జోన్ సిహెచ్ శ్రీనివాస్ పర్యవేక్షణలో, అదనపు డీసీపీ ఉదయ్ కుమార్ రెడ్డి మార్గదర్శకత్వంలో, నార్సింగి సీసీఎస్ మాదాపూర్ సహకారంతో గచ్చిబౌలి పోలీసులు, డిటెక్టివ్ విభాగం, క్రైమ్ బృందం సమన్వయంతో ఛేదించారు.

# సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం : నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పేదలకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా లభిస్తోందని నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి తెలిపారు. 280 డివిజన్ జగద్గిరిగుట్టకు చెందిన రామోజు లక్ష్మి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. శస్త్ర చికిత్సకు అవసరమైన ఖర్చులు భరించలేని పరిస్థితి ఏర్పడడంతో బాధిత కుటుంబం కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించింది. వెంటనే స్పందించిన ఆయన, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో బాధితురాలికి 2 లక్షలు సీఎం సహాయనిధిని మంజూరు చేయించారు. మంజూరు పత్రాలను అనంత్ చారికి మంగళవారం కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయనిధి ఒక పెద్ద ఆధారమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, ఎల్లయ్య, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్‌కు ఆహ్వానాలు, వినతిపత్రాలు అందజేత



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని షాపూర్ నగర్ నివాసంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను మంగళవారం నియోజకవర్గ నాయకులు, ప్రజలు కలిసి పలు కార్యక్రమాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయనకు ఆహ్వాన పత్రాలు అందజేయగా, కూన శ్రీశైలం గౌడ్ వాటిని స్వీకరించారు. అనంతరం శాలువాతో సన్మానించారు. అదేవిధంగా వివిధ కాలనీలకు చెందిన వాసులు స్థానిక సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. వాటిని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మేనిఫెస్టోలో పెట్టిన హామీలను నెరవేర్చకుంటే 2వారాల తరువాత ఆర్టీసీ సమ్మె చేస్తాం-ఆర్టీసీ జేఏసీ హెచ్చరిక



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఆర్టీసీ ని ప్రభుత్వం లో విలీనం చేయాలని ఉద్యోగుల కు ఇవ్వాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని పని భారం తగ్గించాలని అర్టీసీ జే ఏ సీ నేతలు కోరారు.ధర్నా చౌక్( ఇందిరాపార్క్) లో ఆర్టీసీ ఉద్యోగులు తమ డిమాండ్ల సాధనకు ధర్నా నిర్వహించారు.మేనిఫెస్టో లో పెట్టిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు.2 వారాల్లో ప్రభుత్వం స్పందించకుంటే ఆర్టీసీ సమ్మె పిలుపు ఇస్తామని నేతలు హెచ్చరించారు.ఎమ్మెల్యే కూనంనేని ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు.బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి ఆర్టీసి ఉద్యోగుల డిమాండ్లను తీసుకు వస్తామని తెలిపారు.జీ ఏ సీ నేతలు -ఈదురు వెంకన్న చైర్మన్ తామాసరెడ్డి కో చైర్మన్ సుధాల సురేష్ సంపత్ కమలాకర్ రెడ్డి మౌలానా కత్తుల యాదయ్యా రాఘవులు యాదయ్యా బాల్రెడ్డి బాబు మహ్మద్ అలీ పాల్గొన్నారు

# విజేతలు!



తైక్వాండో మార్షల్ ఆర్ట్,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకుదోహదపడుతుందని తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షుడు బి. కృష్ణ అన్నారు. రామ్ నగర్, డివిజన్లోని, సేయింట్ పాల్స్ ,తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ హైదరాబాద్, తైక్వాండో బెల్ట్ గ్రేడింగ్, కలర్ బెల్ట్, సర్టిఫికెట్, అంద చేశారు , 20 మందికి పైగా విద్యార్థులు ప్రదర్శనలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ ఆత్మరక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శులు మీర వహాజ్ అలీ ఖాన్, మాస్టర్, లక్ష్మీనారాయణ, క్రీడా విద్యార్థులు , తదితరులు ,పాల్గొన్నారు.:**ముషీరాబాద్ మేజర్ న్యూస్**

## ఆకట్టుకున్న ప్రద్యోత కన్నవరం కూచిపూడి అరంగేట్ర ప్రదర్శన



రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 24 : నిశ్రింకల డ్యాన్స్ అకాడమీ ఫౌండర్ సంధ్యరాజు, నాట్యగురువులు సాయి వెంకట గంగా ధర్,లక్ష్మి వెంపటప్పల శిష్యురాలు ప్రద్యోత కన్నవరం కూచిపూడి అరంగేట్ర ప్రదర్శన రవీంద్ర భారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూచిపూడి డిపార్ట్మెంట్ ఆర్యా విశ్వవిద్యాలయం (యూఎస్ఏ) చైర్మన్ డాక్టర్ యశోద తాకూర్, నాట్య గురువు సుధీర్ రావు, చెన్నకేశవరావు, సింగర్ స్వాతి ప్రసాద్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రద్యోత కన్నవరం 11 సంవత్సరాల వయస్సులోనే నాట్యంపై మక్కువతో సాయి వెంకట గంగాధర్, లక్ష్మి వెంపటప్పల వద్ద కూచిపూడిలో శిక్షణ పొంది రవీంద్రభారతిలో అరంగేట్రం చేసి అందరిని అబ్బుర పరిచిందని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని ప్రదర్శనలు ప్రదర్శించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రద్యోత కన్నవరం చక్కటి హావా భావాలతో ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

## చిరస్మరణీయుడు దివంగత వేమరాజు నరసింహారావు

### నవ్య సాహితీ సమితి అమృతోత్సవాలను ప్రారంభించిన కెవి రమణాచారి




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 24 : ఆనాటి 'హైదరాబాద్ రాష్ట్రం'లోనే తెలుగు భాషా సాహిత్యాల అభివృద్ధి, సేవల కోసం 1952లో "నవ్య సాహితీ సమితి" సంస్థను స్థాపించిన స్వర్గీయ వేమరాజు నరసింహారావు చిరస్మరణీయుడని, ఆయన సాహితీ రంగ కృషి అపూర్వమని రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె. వి. రమణా చారి అన్నారు. 75 సంవత్సరాలుగా సాహిత్య కార్యక్రమాలు నిర్వహిస్తూ .. నేడు అమృతోత్సవాలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయంలో ప్రముఖ సాహిత్య సంస్థ "నవ్య సాహితీ సమితి" అమృతోత్సవాలకు కె.వి రమణాచా ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక శాస్త్రవేత్త వల్లూరి శ్రీరామచంద్ర మూర్తిని డాక్టర్ కె. వి. రమణాచారి, సాహిత్య రంగ ప్రముఖులు వోలేటి పార్వతీశం, ఆచార్య గౌరీశంకర్, డాక్టర్ ఆచార్య ఫణీంద్ర, జి. వసుంధర, కె. సాగర్ రావులతో కలిసి ఘనంగా సత్కరించారు. అనంతరం అమృతోత్సవాలలో భాగంగా జ్ఞానపీఠ పురస్కార గ్రహీత విశ్వనాథ సత్యనారాయణ రచించిన "శ్రీమద్రామాయణ కల్పవృక్షం" పై వల్లూరి శ్రీరామచంద్రమూర్తి కీలక ప్రసంగం చేశారు.

# విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తికి సీఎం ప్రాధాన్యం : బండి రమేష్ ప్రశంసలు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పాఠశాలల్లో విద్యార్థులకు క్రీడల పట్ల అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. గతవారం గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన "సీఎం కప్ కరాటే పోటీలు"లో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అండర్-17 విభాగంలో మహమ్మద్ జుబేర్ (55 కిలోలు), 18 ప్లస్ విభాగంలో సిహెచ్. సంజయ్ (60 కేజీలు) గోల్డ్ మెడల్స్ సాధించగా, 18 ప్లస్ విభాగంలో బిహెచ్. నమ్రత (61 కేజీలు) బ్రాంజ్ మెడల్ అందుకున్నారు. మంగళవారం ఈ విజేతలు హేమ దుర్గా భవన్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బండి రమేష్ కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ వారికి శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ,

"ఈ రోజుల్లో కరాటే మహిళల ఆత్మరక్షణకు మాత్రమే కాదు, పురుషుల స్వీయ రక్షణకు కూడా ఎంతో ఉపయోగపడుతుంది. ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచే కబాడీ, కరాటే వంటి క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక, శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుంది" అని అన్నారు. విజేతలకు రాష్ట్ర ప్రభుత్వం నగదు బహుమతులు అందజేయడం అభినందనీయం అని పేర్కొన్నారు. అలాగే విద్యార్థులకు కరాటేలో శిక్షణ అందించిన స్థానిక కోచ్ అబ్దుల్ బాకీ గారిని అభినందిస్తూ, మరింత మంది విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అనాధ ఆశ్రమంలో దుస్తుల పంపిణీ

▶▶ టైలర్ ఉదయ్ కుమార్ సేవా తత్పరత అభినందనీయం ▶▶ సమాజ హితం ప్రతి ఒక్కరి బాధ్యత

▶▶ తెలంగాణ స్టేట్ ఆర్గాన్ బాడీ డొనేషన్ సొసైటీ గౌరవ అధ్యక్షులు యస్. రామచంద్రరావు

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌: జడ్చర్ల పట్టణంలోని సావిత్రి భాయి పూలే ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జల్లి ఉదయ్ కుమార్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లో గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద దివ్యాంగుల అనాధ పిల్లలకు సామాజిక సేవలో భాగంగా జీవన భృతి గానున్న కుట్టు మిషన్ తో జీవనం కొనసాగిస్తు తన వంతు ఆర్థికంగా చేయలేనిది తన వృత్తి పరంగా నయా పైసా తీసుకోకుండా ఉచితంగా బట్టలు కుట్టిస్తున్న విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకొని స్పందించిన వనపర్తి వస్త్ర ధాత డి - హబ్ ఉచిత కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ వారు పొలిశెట్టి అనసూయమ్మ కుటుంబ సభ్యులు టైలర్ ఉదయ్ కుమార్‌ను సంప్రదించి వస్త్ర దానం చేయడంతో ఉదయ్ కుమార్ కుట్టిన దుస్తులను బాదేపల్లి లోని శ్రీ సత్యే శ్వర సేవ ఆశ్రమంలోని 70 మంది కి పైగా ఉన్న మానసిక వికలాంగుల ఆశ్రమానికి వితరణ చేశారు. తెలంగాణ రాష్ట్ర అవయవదాన సంఘం గౌరవాధ్యక్షుడు రామచంద్రరావు చేతుల మీదుగా మానసిక వికలాంగులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ నేడు రె డీ మేడ్ దుస్తుల తయారీతో కుట్టు మిషన్ దారుల వృత్తి కొంత మేర కుంటు పడడం అయినా కూడా సమాజ హితం



కోరుతు సమాజానికి తన వంతు సేవలు అందించాలన్న సత్సంకల్పంతో తన వృత్తి ద్వారా అనాధ పిల్లలకు ఉచితంగా బట్టలు కుట్టి ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ నటరాజన్, ఆశ్రమ ఫౌండర్ చిట్టనూరి ఈశ్వర్, రామకృష్ణ, రాములు తదితరులు పాల్గొన్నారు.

## అనాధ ఆశ్రమంలోనున్న వృద్ధులకు అన్నదానం చేసి నిత్యావసర వస్తువులను అందజేసిన ఆవనీ వాత్సల్యం ఫౌండేషన్ ప్రతినిధులు





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: ప్రముఖ స్వచ్చంధ సంస్థ అయిన ఆవనీ వాత్సల్యం ఫౌండేషన్ ప్రతినిధులు సామాజీక సేవలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఈ ఫౌండేషన్‌వారు గత 5ఏళ్ళకుపైగా సామాజీక సేవలు చేపట్టి,మానవత్వాన్ని చాటిచెబుతున్నారు. ఇటీవలే ఈ ఫౌండేషన్‌వారు జిల్లెలగూడ గాయత్రినగర్‌లోని సురక్షణ ఓల్డ్ ఏజ్ హోమ్‌ను సందర్శించి,అక్కడనున్న వృద్దులను ఆక్కున్న చేర్చుకుని,వారికి ఒక రోజుపాటు టిఫిన్,మధ్యాహ్నం భోజనం,రాత్రి డిన్నర్‌తోపాటు అదనంగా కొంతమేరకు నిత్యావసర వస్తువులను ఫౌండేషన్ ఫౌండర్ రఘు శర్మ,ట్రస్టీ అర్చన అగర్వాల్,శశికళల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్‌వారు ప్రత్యేకంగా సురక్షణ ఓల్డ్ ఏజ్ హోమ్ నిర్వాహకురాలు జ్యోతిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వనీ వాత్సల్యం ఫౌండేషన్ ఫౌండర్ రఘు శర్మ,ట్రస్టీ అర్చన అగర్వాల్‌లు మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవగా భావించి,తాము ఈ ఫౌండేషన్‌ను ప్రారంభించామని,ఇప్పటికే గత 5 ఏళ్ళకుపైగా గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు తెలంగాణ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లోకూడ తమ ఫౌండేషన్ తరపున పలు సామాజీక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు వారు చెప్పారు. ఇక్కడి ఓల్డ్ హోమ్‌లోనున్న ఐదుగురిని తమ ఫౌండేషన్ దత్తత తీసుకుని,వారి ఆలనా,పాలనాను తమ ఫౌండేషన్‌యే చూసుకుంటుందన్నారు. తమ ఫౌండేషన్ ప్రధానంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సమయంలో పరీక్ష ప్యాడ్,పెన్సిల్,పెన్,రబ్బర్,ఒక ఏడాది ఫీజు,మురికివాడల్లో నివసిస్తున్న మహిళలకు,యువతులకు స్వయం ఉపాధికింద తగిన శిక్షణ ఇప్పించి,వారికి తగిన జీవనోపాధిని పొందేవిధంగా తమ ఫౌండేషన్ కృషిచేస్తుందన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి : బిజెపి మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అంతేకాకుండా శరీరానికి వ్యాయామంలా పనిచేస్తాయని మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని డివిజన్ మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్ అన్నారు. పార్సిగుట్ట అశోక్ సేవా సంఘంలో మహిళా మోర్చా నాయకురాలు రమాదేవి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని స్వరూప గౌడ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సన్ సద్ కేల్ మహోత్సవంలో భాగంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన క్రీడా పోటీల్లో బౌద్ధనగర్ డివిజన్ నుండి మ్యూజికల్ చైర్ క్రీడల్లో పాల్గొని గెలుపొందిన మహిళా జట్టులకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అందించిన ధృవీకరణ పత్రాలను డివిజన్ మాజీ కార్పొరేటర్ స్వరూప గౌడ్ వారికి అందజేసారు. కార్యక్రమంలో సరిత సునీత నాగమణి భానుప్రియ రజిత రాజమణి జ్యోతి పద్మ లక్ష్మి వీణ సంధ్య ఓముల శ్రీను సతీష్ నేత సురేష్ బిక్షపతి రూప్ సాయి రోహిత్ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి పత్రం పంపిణీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఎస్ పీ నగర్ కు చెందిన అబ్దుల్ నదీమ్ గత కొంతకాలంగా అనారో గ్యంతో బాధ పడుతూ, మెరుగైన వైద్య చికి త్స కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా దరఖా స్తు చేసుకున్నాడు. దీనిని పరిశీలించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధితుడికి రూ. 3,25,000 మంజూరు చేశారు. సంబంధిత ఎల్ఓసి పత్రాన్ని మంగళవారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి లబ్ధిదారుడి కుటుంబా నికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎ స్ సీనియర్ నాయకులు తుపాకుల జనార్ద న్, ఎండి అలీ తదితరులు పాల్గొన్నారు.

## మహీంద్రా యూనివర్సిటీలో ఘనంగా ఐరో, ఈథర్ 2026 ఉత్సవాలు




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్:హైదరాబాద్‌లోని మహీంద్రా యూనివర్సిటీలో వార్షిక క్రీడా మరియు టెక్నో-సాంస్కృతిక ఉత్సవాలు ఐరో మరియు ఈథర్ 2026 ఘనంగా నిర్వహించబడ్డాయి. దేశవ్యాప్తంగా ఉన్న ఐఐటీ మద్రాస్, బిట్స్ పిలానీ, నిఫ్ట్ వంటి 50కు పైగా ప్రముఖ విద్యాసంస్థల నుండి విద్యార్థులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు 20కి పైగా క్రీడా విభాగాల్లో పోటీలు జరగగా, సాంస్కృతిక వేదికపై సంగీతం, నృత్యం, స్టాండ్-అప్ కామెడీ మరియు సినిమా వంటి విభిన్న ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ డాక్టర్ యాజులు మేదురి మాట్లాడుతూ, ఇటువంటి ఉత్సవాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను, జట్టు భావనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. కేవలం అకడమిక్ చదువులే కాకుండా, సృజనాత్మకత మరియు బాధ్యతాయుతమైన నాయకత్వాన్ని అలవర్చుకోవడానికి ఈ వేదిక దోహదపడుతుందని ఆయన అన్నారు. క్రీడా స్ఫూర్తిని, కళాత్మక నైపుణ్యాలను చాటిచెప్పిన ఈ వారాంతపు వేడుకలు విద్యార్థుల మేధో వికాసానికి తోడ్పడతాయని యూనివర్సిటీ యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.

## సర్ సివి రామన్ ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపికైన ప్రొ. డి కరుణాసాగర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గత 35 సంవత్స రాలుగా భౌతిక శాస్త్రంలో సీనియర్ ప్రొఫెసర్ గా నిరంతరం ఎనలేని సేవలు చేస్తున్న ప్రొఫెసర్ డి. కరుణా సాగర్ కు ఈ సంవత్సరం రాష్ట్రం నుండి ఒక్కరికి ఇచ్చే అవార్డు సర్ సివి రామన్ ఎక్సలెన్స్ అవార్డు 2026 ను ఎంపిక చేసినట్లు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ పత్రిక ప్రకటనలో తెలిపారు. రామన్ ఎఫెక్టును కనిపెట్టిన చంద్రశేఖర వెంకట రామన్ తన పరిశోధన ఫలితాన్ని ధ్రువీకరించిన రోజు ఫిబ్రవరి 28 1928 . ఈరోజు జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ సైఫాబాద్ లో ఈనెల 28న ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ప్రధానం చేస్తామని తెలిపారు.

ప్రొఫెసర్ డి కరుణాసాగర్ ఉస్మానియా యూనివర్సిటీ భౌతిక శాస్త్రం హెచ్ ఓ డి, సి ఎఫ్ ఆర్ డి డైరెక్టర్ గా ఉస్మానియా యూనివర్సిటీ సైన్స్ కళాశాలలో ప్రిన్సిపాల్ గా డీన్ ఫ్యాకల్టీగా మరియు బోర్డ్ ఆఫ్ స్టడీస్ ఇన్ ఫిజిక్స్ మరియు ఎలక్ట్రానిక్స్ గా కొన సాగుతున్నారు. 50 కి పైగా పరిశోధనా పత్రాలను ప్రచురించారు. ప్రొ. కరుణాకర్ ను పీహెచ్డీ మరియు పరిశోధన విద్యార్థులు భౌతిక శాస్త్రంలో ప్రొఫెసర్ కరుణ సాగర్ ను ఆదర్శంగా తీసుకొని విదేశాలలో స్థిరపడి భౌతిక శాస్త్రం, ఎలక్ట్రానిక్ రంగాలలో దేశానికి ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రం కు మంచి వన్నె తేవాలని కృషి చేస్తున్నారు.

# దోమల ఫాగింగ్ పేరిట దోచుకుతింటున్నారు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : బల్దియాలో దోమల ఫాగింగ్ వట్టి బూటకమని, దీని పేరుతో కోట్ల రూపాయలను అధికారులు, ఉద్యోగులు కలిసి దోచుక తింటున్నారని బిజెపి సెంట్రల్ జిల్లా ఓ బి సి సెల్ ప్రధాన కార్యదర్శి కేశ బోయిన శ్రీధర్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన హిమాయత్ నగర్ లో మాట్లాడుతూ.. ప్రతి ఏటా దోమల నియంత్రణకు జిహెచ్ఎంసి రూ .32 కోట్లు ఖర్చు చేస్తున్న, దోమల నియంత్రణ జరగటం లేదని తాను ఎన్నో మార్లు జిహెచ్ఎంసి కి సోషల్ మీడియా వేదికగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రీసెంట్ గా మల్కాజ్గిరి సర్కిల్లో ఫాగింగ్ లో వాడే డీజిల్ కుంభకోణం బయటపడటం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. నగరంలో ఫాగింగ్ ఎక్కడ జరగటం లేదని అన్నారు. అంతట ఇదే దందా నడుస్తుందని ఆరోపించారు. దోమల కారణంగా విష జ్వరాలు వ్యాపించి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. డివిజన్లో ఫాగింగ్ పై ఎంటమాలజీ ఉద్యోగులను నిలదీస్తే , తమను విభిన్న పనులకు వాడుకుంటున్నందున ఫాగింగ్ చేయడం లేదని కుంటి సాకులు చూపుతున్నారని తెలిపారు. ఫాగింగ్ కుంభకోణం అన్ని సర్కిల్లో జరుగుతుందని చెప్పారు. ఉన్నత అధికారులు, ఎంటమాలజీ ఉద్యోగులు మూకుమ్మడిగా ప్రజల సొమ్మును దోచుక తింటున్నట్లు ఆరోపించారు. ప్రత్యేకంగా మున్సిపల్ మంత్రి లేనందున, పర్యవేక్షణ కరువై అధికారులు అవినీతిలో మునిగి తేలుతున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, అధికారుల మధ్య ప్రజా సొమ్ము ఫోన్ పే ల ద్వారా పంచుకోవడం సిగ్గుచేటు అన్నారు. దీనిపై పటిష్ట కమిటీని వేసి జిహెచ్ఎంసి అంతట విచారణ జరిపించాలని కోరారు. బాధ్యులైన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి తిన్న సొమ్మును రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దీనికోసం ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు. పూర్తిస్థాయి విజిలెన్స్/ఏసీబీ దర్యాప్తు జరపాలి, గత మూడు నెలల డీజిల్ వినియోగంపై సోషల్ ఆడిట్ చేయాలి, సంబంధిత సూపర్వైజర్ ఏ ఈ, ఎస్ ఈ, ఎంటమాలజీ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి, నగరంలోని ప్రతి సర్కిల్లో ఫాగింగ్ షెడ్యూల్ ను ప్రజలకు పారదర్శకంగా ప్రకటించాలనీ ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

## కొత్తగూడెం కార్పొరేషన్ గెలిచి చరిత్ర సృష్టించారు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ స్థానాన్ని సిపిఐ కైవసం చేసుకోవడాన్ని పురస్కరించుకొని పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావుకు పార్టీ మహిళా నేతలు పుష్పగుచ్చాన్ని అందించి అభినందనలు తెలిపారు. కమ్యూనిస్ట్ రాష్ట్ర పార్టీ చరిత్రలో ఘనవిజయంగా కీర్తించారు. ఈ విజయానికి భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు , ఆ జిల్లా పార్టీ శ్రేణుల యొక్క కృషి వల్ల మేయర్ పదవిని చేజెక్కించుకోవడం జరిగినట్లు తెలిపారు. మంగళవారం హిమాయత్ నగర్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి ఎన్ జ్యోతి, ఉపాధ్యక్షురాలు ఎస్ ఛాయాదేవి , కోశాధికారి లక్ష్మి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షురాలు పడాల నల్లిని ,రాష్ట్ర మహిళా ఫోరం ప్రధాన కార్యదర్శి ప్రేమ పావని, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు మంజుల తదితరులు కూనంనేని కలిశారు.

# కీర్తి సురేష్, ఆంటోనీ తట్టిల్‌ల కలల సౌధం 'హౌస్ ఆఫ్ ఫన్'

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్:నటి కీర్తి సురేష్, ఆమె భర్త ఆంటోనీ తట్టిల్ కొచ్చిలోని తమ నూతన నివాసం 'హౌస్ ఆఫ్ ఫన్' విశేషాలను 'ఏషియన్ పెయింట్స్ – వేర్ ద హార్ట్ ఈజ్' సీజన్ 9లో పంచుకున్నారు. 15 ఏళ్ల వారి ప్రేమ ప్రయాణానికి ప్రతీకగా ఈ ఇంటిని వారు అద్భుతంగా తీర్చిదిద్దుకున్నారు. ఈ ఇంటి ప్రత్యేకతలు: జ్ఞాపకాల గోడ: వారు ప్రేమించుకోవడం మొదలుపెట్టిన రోజు నాటి చంద్రుడి ఆకారం, మరియు 15 ఏళ్ల తర్వాత వివాహం జరిగిన రోజు నాటి చంద్రుడి ఆకారంతో కూడిన రెండు కాన్వాస్ పెయింటింగ్స్ ఈ ఇంటి ప్రధాన ఆకర్షణ. మహానటి మైలురాయి: కీర్తి సురేష్ జాతీయ అవార్డు గెలుచుకున్న సమయంలో 'మహానటి' సినిమా గురించి వచ్చిన పత్రికా క్లిప్పింగ్‌లతో రూపొందించిన ఫ్రేమ్డ్ ఆర్ట్‌వర్క్ ఆమె నటనా ప్రయాణాన్ని గుర్తుచేస్తుంది. డిజైన్, రంగులు: ఇల్లు ఆధునికత, సంప్రదాయాల కలయికగా ఉంటుంది. నలుపు-తెలుపు ఫ్లోర్ టైల్స్, ప్రకాశవంతమైన డెకర్, మరియు మెరిలిన్ మన్రో మురల్ (గోడ చిత్రం) ఇంటికి ప్రత్యేక శోభను ఇస్తాయి. బెడ్‌రూమ్ శైలి: కేరళ శైలి మంచం మరియు ఏషియన్ పెయింట్స్ నిలయ ఆర్క్ అందించిన లైట్ గ్రే టెక్చర్డ్ వాల్ గదికి వెచ్చని వాతావరణాన్ని అందిస్తాయి. అతిథుల గది కోసం కీర్తికి ఇష్టమైన 'మూన్ లైట్' షేడ్ ఉపయోగించారు. ప్రకృతితో అనుబంధం: అపార్ట్‌మెంట్ పై అంతస్తులో ఉన్న ఈ నివాసం నుండి చుట్టూ ఉన్న ప్రకృతిని ఆస్వాదించవచ్చు. ధారాళంగా వచ్చే



సూర్యరశ్మి, ప్రశాంతమైన వాతావరణం దీని సొంతం. ఇల్లు అనేది కేవలం కట్టడం మాత్రమే కాదని, ప్రతి వస్తువు మన వ్యక్తిగత ప్రయాణాన్ని ప్రతిబింబించేలా ఉండాలని కీర్తి సురేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## అంగరంగ వైభవంగా 'భారతీయ నాట్య వైభవం'




రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 24 : శ్రీరాగరమ్య సంస్థ ఆధ్వర్యంలో 'భారతీయ నాట్య వైభవం' పేరిట సంప్రదాయ నృత్య వేడుకలను రవీంద్రభారతిలో అత్యంత వైభవంగా నిర్వహించారు. నృత్య ప్రదర్శనలో దాదాపు 108 మంది చిన్నారులు పాల్గొని, మూడు గంటల పాటు నిరంతరాయంగా తమ నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. గురువులు సురేష్ కృష్ణ, చందన లక్ష్మీ పద్మజ, పూర్ణిమ రామకృష్ణ తమ శిష్య బృందాలతో కలిసి కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ వరల్డ్ రికార్డ్స్ నేషనల్ కో-ఆర్డినేటర్ లయన్ కే.వి. రమణారావు పాల్గొని గురువులు, కళాకారులను అభినందించి వరల్డ్ రికార్డు ప్రశంసా పత్రం, మెడల్ శ్రీరాగరమ్య సంస్థ మెమెంటోలను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా రమణారావు మాట్లాడుతూ.. వరల్డ్ రికార్డ్ ప్రశంసా పత్రాలు అందుకున్న చిన్నారులకు భవిష్యత్తులో మరిన్ని ప్రత్యేక అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ పాల్గొని కళాకారులను ఆశీర్వదించారు. శ్రీరాగరమ్య సంస్థ అధ్యక్షురాలు రమ్య మాట్లాడుతూ.. ఇంతటి గొప్ప కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# ఏలూరి శ్రీనివాసరావు అభినందనలు




హైదరాబాద్, మేజర్ న్యూస్: తెలంగాణ గజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు పంచాయతీరాజ్ శాఖలో డిప్యూటీ సి.ఇ. ఓ గా పదోన్నది పొందిన సందర్భంగా హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం.బి.కృష్ణయాదవ్, తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ గజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు టి.లక్ష్మణ్ గౌడ్ కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి.జి.ఓ ప్రధాన కార్యదర్శి బి.శ్యామ్, సహా అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డా.రామారావు పాల్గొని అభినందనలు తెలియజేశారు. అహర్నిశలు ఉద్యోగుల సమస్యలపై పోరాడుతున్న మీకు మరిన్ని పదోన్నతులు తీసుకొని భవిష్యత్తులో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## టర్మ్ ఇన్సూరెన్స్ క్లెయిమ్‌లలో పాలసీబజార్ 2,069 కోట్ల మైలురాయి

policybazaar.com
HAR FAMILY HOGI INSURED

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ప్రముఖ బీమా పంపిణీ సంస్థ పాలసీబజార్, టర్మ్ ఇన్సూరెన్స్ క్లెయిమ్‌ల సెటిల్‌మెంట్‌లో కొత్త రికార్డును సృష్టించింది. 2018 నుండి ఇప్పటివరకు సుమారు 2,660 క్లెయిమ్‌ల ద్వారా ?2,069 కోట్లకు పైగా మొత్తాన్ని బాధిత కుటుంబాలకు అందజేసింది. దేశవ్యాప్తంగా 32 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల్లోని 635 నగరాలకు పాలసీబజార్ సేవలు విస్తరించాయి. వినియోగదారుల సౌకర్యార్థం ఉచిత డోర్‌స్టెప్ డాక్యుమెంట్ పికప్ సేవలను కూడా అందిస్తోంది. అగ్రస్థానంలో మహారాష్ట్ర: ?332 కోట్ల విలువైన 405 క్లెయిమ్‌లతో మహారాష్ట్ర మొదటి స్థానంలో నిలిచింది. ఒక్క ముంబైలోనే ?115 కోట్ల క్లెయిమ్‌లు నమోదయ్యాయి. టాప్ 5 రాష్ట్రాలు: మహారాష్ట్ర తర్వాత ఉత్తరప్రదేశ్ (?266 కోట్లు), ఢిల్లీ (?272 కోట్లు), హర్యానా, కర్ణాటక రాష్ట్రాలు తదుపరి స్థానాల్లో ఉన్నాయి. ముందస్తు రక్షణ: మొత్తం క్లెయిమ్‌లలో అధిక శాతం పాలసీ తీసుకున్న మొదటి మూడు సంవత్సరాల్లోనే జరగడం గమనార్హం. ఇది ఆయా కుటుంబాలకు ఆర్థికంగా పెద్ద ఊరటనిచ్చింది.పీబీ ఫిన్‌టెక్ సీఈఓ సర్బ్‌వీర్ సింగ్ మాట్లాడుతూ, పాలసీ అమ్మడమే కాకుండా, కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలవడమే తమ నిజమైన బాధ్యత అని పేర్కొన్నారు. బీమా రంగంలో పారదర్శకత, వేగవంతమైన సెటిల్‌మెంట్ కోసం తాము నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ఘనత వినియోగదారులకు టర్మ్ ఇన్సూరెన్స్‌పై ఉన్న నమ్మకాన్ని మరింత పెంచుతుందని సంస్థ భావిస్తోంది.

# ముగిసిన మూట్ ట్రిబ్యునల్ పోటీలు

రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 24 : అత్యుత్తమ న్యాయ పరిశోధన, వ్రాతపూర్వక సమర్పణలు వక్తృత్వ నైపుణ్యాలను యువ ఛార్టర్డ్ అకౌంటెంట్ లు , న్యాయ న్యాయవాదులు కోసం హైదరాబాద్ ఓ హోటల్ లో తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ మూట్ ట్రిబ్యునల్ పోటీలు మంగళవారం ఘనంగా ముగిసాయి. మూట్ ట్రిబ్యునల్ పోటీలలో పాల్గొన్న యువ ఛార్టర్డ్ అకౌంటెంట్ లు , న్యాయ న్యాయవాదులు నిజమైన ట్రిబ్యునల్ విచారణలను అనుకరించే విధంగా తమ వాదనలు వినిపించి, ప్రాక్టికల్ అడ్వకసీ నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ మూట్ ట్రిబ్యునల్ పోటీల న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన ఇన్కమ్ టాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్ ( ఐటిఏటి) హైదరాబాద్ జోన్ ఉపాధ్యక్షులు డి. మన్మోహన్, ఐటిఏటి మాజీ అకౌంట్ మెంబర్ బి.రామకోటయ్య మాట్లాడుతూ. . పెరుగుతున్న పోటీ ప్రపంచంలో విజయం సాధించడానికి అవసరమైన సాధనాలు నైపుణ్యాలతో వారిని సన్నద్ధం చేయడంలో మూట్ కోర్టు పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షులు సీఏ చంద్రశేఖర్ వేముల మాట్లాడుతూ.. ఈ ట్రిబ్యునల్ మూట్ కోర్ట్ నిర్వహించడం వెనుక ఉద్దేశ్యం పన్ను చట్టం ప్రత్యేక రంగంలో చర్చలను ప్రోత్సహించడంతో పాటు నిరంతరం అభివృద్ధి చెందుతున్న పన్నుల రంగంలో యువ ఛార్టర్డ్ అకౌంటెంట్ లు , న్యాయ న్యాయవాదుల ఆసక్తిని పెంపొందించడం కోసమన్నారు. అసోసియేషన్ సలహాదారు సీఏ రామ్‌దేవ్ భుటాడా మాట్లాడుతూ.. ప్రకాశవంతమైన అత్యంత చురుకైన యువ ఛార్టర్డ్ అకౌంటెంట్ లు , న్యాయ న్యాయవాదులు ఒకచోట చేర్చడానికి,




సంక్లిష్టమైన పన్ను చట్ట సమస్యలను విశ్లేషించడానికి, లోతైన న్యాయ పరిశోధనలను నిర్వహించడానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ట్యాక్స్ బార్ అసోసియేషన్ ప్రతి ఏటా నిర్వహిస్తుందని తెలిపారు. పోటీల నిర్వహణ కమిటీ ఛైర్మన్ సీఏ అమృత్ కుమార్ కోట మాట్లాడుతూ.. 5వ మూట్ ట్రిబ్యునల్ పోటీలను సమర్థవంతంగా సమన్వయం చేసి విజయవంతం చేసినందుకు , కన్వీనర్ సీఏ పంకజ్ సంచేటి, కో-కన్వీనర్స్ సీఏ లీలా కృష్ణ మోహన్ కోట, సీఏ ప్రవల్లిక వేములను అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి సీఏ ఆశిష్ జోషి గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు సీఏ పి.వి. నారాయణ రావు , సీఏ ప్రకాష్ చోక్డా, సీఏ శైలేంద్ర శర్మ , సీఏ హితేష్ జైన్ (ఇమిడియేట్ పాస్ట్ ప్రెసిడెంట్), సీఏ రమణ రెడ్డి, సీఏ అజయ్ వాల్వే , సీఏ ఎస్.బి. కబ్రా, సీఏ సతీష్ మైలవరపు , సీఏ బొజ్జ మధుసూదన్, అడ్వొకేట్ సోమేశ్వర్ నెమ్మాని తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పేరు గన్నంరాజు వైద్య సేవలో రాజు





హిమాయత్ నగర్, మేజర్ న్యూస్: డా. దుర్గాప్రసాద్ రావు గన్నంరాజు, సీనియర్ హోమియోపతి వైద్యుడు, నగరం లోని కుత్బిగూడ , కాచిగూడ ఏరియాలో ' నిత్య హోమియోపతి ' బ్యానర్ పై హోమియో క్లినిక్ నడిపిస్తున్నారు. తన 65వ పుట్టినరోజు పురస్కరించుకొని నాలుగు దశాబ్దాల వైద్య సేవలో ఉన్న తన అనుభవాల్ని , అనుభూతుల్ని సూర్య పత్రికా ప్రతినిధి తో పంచుకున్నారు 1961 ఫిబ్రవరి 24 న సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం, పోలుమళ్ల గ్రామం లో కీ.శే గన్నంరాజు మురళీధర్ రావు , శ్రీమతి సరిజిని దేవి లకు ప్రథమ సంతానంగా జన్మించారు. అక్కడే ప్రాథమిక విద్యను అభ్యసించి , అనంతరం హైస్కూల్ విద్య కు 5 కి. మీ. నడిచి వెళ్ళి నూతనకల్ జిల్లాపరిషత్ పాఠశాలలో 10 వరకు తెలుగు మీడియం లో చదివారు. చిన్నతనం నుండి వైద్యం పై చాలా ఇష్టంగా ఉండటం వల్ల తోటి స్నేహితులతో .. ' భవిష్యత్ లో వైద్యం నేర్చుకుని పెద్ద డాక్టర్ ని అవుతా .. రోగులకు పొట్ట కోసి ఆపరేషన్ చేస్తా ' అని నవ్విస్తుండే వారు.

డిగ్రీ , బి. యస్ .సి మొదటి సంవత్సరం ఖమ్మం పట్టణంలోనీ యస్.ఆర్ ? బి.జే.యెన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న క్రమంలో హోమియోపతి వైద్య విద్యను డిప్లొమా నుండి డిగ్రీ చేసి ఉస్మానియా యూనివర్సిటీ క్రింద చే రుస్తున్నారన్న వార్త తెలిసి , హోమియో వైద్య విద్య పై ఆసక్తిని పెంచుకున్నారు. ఎం.బి. బి.యస్ ఎంట్రన్స్ లో విఫలంఅయ్యి, ఒక్క మార్క్ తో సీట్ కోల్పోయినా,చివరగా ఏదో ఒక డాక్టర్ అయ్యి తీరాలనే సంకల్పం తో హోమియో వైద్యం పై ఇష్టాన్ని పెంచుకున్నారు. స్థానిక జయసూర్య పొట్టి శ్రీరాములు ప్రభుత్వ హోమియో కళాశాలనుండి అయిదున్నర సంవత్సరాల ఎం. బి.యస్ ( హోమియో) డిగ్రీ పూర్తిచేసి అదే సంవత్సరం ప్రైవేట్ ప్రాక్టిషనర్ గా హోమియో క్లినిక్ తో హోమియో వైద్యుడి గా ప్రస్థానాన్ని కొనసాగించారు. తొలినాళ్లలో నిమ్స్ ఆసుపత్రి క్లినికల్ ఫార్మకాలజీ మెడికల్ రీసెర్చ్ విభాగంలో సీనియర్ హౌస్ ఫిజిషియన్ గా జాయిన్ అయ్యి 6 నెలలు ట్రైనింగ్ పూర్తి చేశారు. అక్కడ అవుట్ పేషెంట్ సేవలు, బెడ్ సైడ్ ట్రీట్మెంట్స్, డ్యూటీ డాక్టర్ గా నైట్ డ్యూటీలు, ఇన్వెస్టిగేషన్స్ లో కొన్ని ప్రొసీజర్స్ చెయ్యడం , అల్లోపతి వైద్యులతో కలిసి పని చెయ్యడం ఎంతో తృప్తి ని ఉత్సాహాన్ని ఇచ్చిందని జ్ఞాపకం చేసారు. నిమ్స్ అప్పటి డైరెక్టర్ ప్రొఫెసర్ డా. కాకర్ల సుబ్బారావు కూడా హోమియో వైద్యాని బాగా ఇష్టపడేవారని, ఆయినకూడా హోమియో వైద్యంలో తన సలహా తీసుకుని మందులు వాడే వారని తెలిపారు. భారతీయ వైద్య మార్గదర్శకుడు డాక్టర్ బి సి రాయ్, వైద్య కళాశాలలో చదువుతున్నప్పుడు ఒక శిలాఫలకంపై రాసి ఉన్న వాట్ ఎవర్ థై హ్యాండ్స్ పిండేత్ టు డూ , డూ విత్ థై మైట్ శాసనం ద్వారా ప్రేరేపితుడై దాన్ని తన జీవితాశయం చేసుకున్నాడు .అది తనకు బాగా స్ఫూర్తినిచ్చిందని డాక్టర్ రాయ్ ను గుర్తు చేసుకున్నారు.

డా. పి. యస్.కె. నా మెంటర్!

ఒకవైపు స్వంతంగా ప్రాక్టీస్ చేస్తూనే మరోవైపు అంతర్జాతీయ హోమియో వైద్యుడు,డా పి. యస్ . కృష్ణమూర్తి దగ్గర 5 సంవత్సరాలు శిష్యరికం చేసి హోమియో వైద్యంలో ఎన్నో మెళుకువలు నేర్చుకున్నారు.

అక్యూట్ కేసులు , ఎమర్జెన్సీ కేసులు డీల్ చెయ్యడం, క్యాన్సర్ చికిత్సలు, నయంకాని మొండి వ్యాధులను , ఇన్ క్యూరబుల్ ము.వి.ఎన్నో కేసులను ఆయన క్లినిక్ లో చూసే అదృష్టం తో పాటు చాలా కేసులు తాను కూడా స్వంతంగా డీల్ చేసేవారు. డా. పి.యస్.కె కేసు టేకింగ్ దగ్గరినుండి డ్రగ్ సెలక్షన్ , కేసు ఫాలో అప్ వరకు తనకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చి ప్రోత్సహించారని , హోమియోపతి వైద్యం పై పట్టు సాధించడానికి ఆయనే తన గురువు , మెంటర్ అని చెప్పుకొచ్చారు.

ప్రాక్టీస్ పెట్టి ఈ మధ్యనే 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. వైద్య సేవ చెయ్యడం అన్నింటి కన్నా గొప్ప కార్యక్రమం అని, అందులో హోమియోపతి వైద్యం తో ఎటువంటి దుష్ఫలితాలు లేకుండా చికిత్స చెయ్యడం ఒక వరం అంటున్నారు . వెంట్రుకను రెండు గా చీల్చగలిగే సామర్థ్యం ఉన్న వారే హోమియో వైద్యంతో విజయవంతంగా చికిత్స చెయ్యగలరనేది తన అభిప్రాయంగా చెప్పారు.

ప్రాక్టీస్ లో కమర్షియల్ దృష్టి లేదు , ఆ కోణంలో ఎన్నడూ పనిచేయలేదన్నారు. తన దగ్గరికి వచ్చే వారిలో చాలా మంది దగ్గర ఫీజ్ తీసుకోకుండా వైద్యం చెయ్యడం అలవాటు. పేదవారికీ కాకుండా , ఇతర సమాజ సేవకులు ముఖ్యంగా జర్నలిస్టులు, పోలీస్ శాఖ వారు , సంఘ సేవకులు , వైద్యులు వారి కుటుంబాలు, సగానికి పైగా తాను ఫ్రీ ట్రీట్మెంట్ ఇవ్వడమే కాకుండా , మందులు కూడా తానే స్వయంగా కొని ఇస్తుంటానని చెప్పారు. తన దృష్టి లో ' నేను నా రోగులకు ఎలాంటి మేలు చేయడం లేదు, వారు నాకు మంచి పద్ధతిలో సేవ చేయడానికి అవకాశం ఇస్తున్నారు.'

ఈ నాలుగు దశాబ్దాలల్లో వచ్చిన ఎపిడెమిక్స్ , బ్రెయిన్ ఫీవర్, చికున్ గున్యా , ప్లేగు, డెంగ్యు, స్వైన్ ఫ్లూ ల తో పాటు ఇటీవల్ వచ్చిన కరోనా పాండమిక్ లో సైతం కొన్ని వేల మందికి ఉచితి వ్యాధి నిరోధక మందులు పంపిణీ చేశారు.

హెచ్. ఎం. ఎ. టి. . పుట్టిల్లు!

హిమాయత్ నగర్ లో 60 దశాబ్దాలనుండి హోమియో వైద్య సేవలు అందిస్తున్న ' హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ' ( హెచ్. ఎం ఎ. టి) సంస్థ తనకు పుట్టినిల్లు అని చెప్పుకొచ్చారు. ఈ సంస్థతో తనకు 30 సంవత్సరాలకు పైగా అనుబంధం ఉందని అన్నారు. వైద్యసేవలతోపాటు, యువ వైద్యులకు శిక్షణ , కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్ లో భాగంగా నిరంతరం వైద్య సెషన్స్ , కాన్ఫరెన్స్ లు ము.వి ఎన్నో కార్యక్రమాలల్లో సీనియర్ లు , జూనియర్లతో కలిసి ఉచితంగా సేవలు అందించడం పూర్వ జన్మ సుకృతం అంటారు. అక్కడ సీనియర్ హోమియో వైద్యులు డా. శివశంకర్ కూనపరెడ్డి ( గౌరవ సలహాదారు ) , డా. జి. జనార్ధన్ రెడ్డి ( ప్రెసిడెంట్ ఎమిరైట్స్) . డా. జి .ఆర్ మోహన్ ( ఎక్స్ ప్రెసిడెంట్ మరియు రీసెర్చ్ ఫౌండర్ డైరెక్టర్ ) డా. పి. సంపత్ రావు ప్రెసిడెంట్ ఎమిరైట్స్ ) డా. కె. గోపాల కృష్ణ ( ప్రస్తుత అధ్యక్షుడు ) మున్నగు వారోతో కలిసి పని చెయ్యడం , వారి మార్గదర్శకత్వంలో ఎన్నో కార్యక్రమాలు చెయ్యడం ఒక గొప్ప అనుభూతి అంటున్నారు. తన చివరి శ్వాస వరకు హోమియో పరంగా ఉచిత సేవలు అందించడం తన ధ్యేయం అంటున్నారు.

హోమియో వైద్యం పై ఛానల్స్ లో ప్రసంగాలు ఇవ్వడం , న్యూస్ పేపర్స్ లో ఆర్టికల్స్ వ్రాసి ప్రజలను చైతన్యవంతులను చేసే ఉద్దేశం తో తన ముఖ్యమైన హాబీ గా చెప్పుకొచ్చారు.

చివరగా, హోమియో వైద్యాన్ని , సామాన్య ప్రజల నుండి , ధనిక వర్గాలు అందరికీ కొద్ది పాటి ఫీజు తో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించడం , హోమియో వైద్య ప్రయోజనాలను ప్రతి ఒక్కరికి అందేలా చూడడం తన జీవితాశయం అన్నారు. భగవంతుడి ఆశీస్సుల తో ఇంకా కొన్ని సంవత్సరాల పాటు వైద్య సేవలతోపాటు , హోమియో వైద్య ప్రజాదరణకు కృషిచేస్తానని చెప్పారు. తనను నమ్ముకున్న వారందరికీ శక్తి వంచన లేకుండా సహాయ పడుతానని సూచించారు. పెద్ద వారి ఆశీస్సులు , శుభాకాంక్షలే తన ఆయుష్షు అని అంటున్నారు.



## మొద్దు లచ్చిరెడ్డికి దుర్గా సాయినగర్ కాలనీ వాసుల కృతజ్ఞతలు : శాలువాతో సత్కారం



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃగత 5 సంవత్సరాల కాలంలో నిరంతరం ప్రజల మధ్యలో ఉంటు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తు డివిజన్ పరిధిలోని దుర్గా సాయినగర్ కాలనీ సమస్యల పరిష్కారం కోసం పని చేసి కాలనీని అన్ని విధాలుగా అభివృద్ది చేసినందుకు తాజా మాజీ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డికి కతజ్ఞతలు చెప్పకోవడం జరిగిందని దుర్గా సాయినగర్ కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు తెలిపారు. మంగళవారం కాలనీ వాసులు తాజా మాజీ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి నివాసానికి చేరుకొని వారిని శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు ప్రభాకర్రెడ్డి, దామోదర్రెడ్డి, నరసింహరెడ్డి, ఎల్లయ్య, యాదగిరిగౌడ్, భాస్కర్రెడ్డి, సురేందర్రెడ్డి, ముత్యాలు, శ్రీనివాస్రెడ్డి తదితరులు ఉన్నారు.

## రోజు రోజుకు బడుగులపై దాడులు హేయమైన చర్య

▶▶ కుమ్మెర మల్లన్న స్వామి ఆలయం ఘటనను ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలి ▶▶ పసిబిడ్డపై దాడి అమానవీయం ▶▶ దాడి చేసిన వారిని రిమాండ్ కు తరలించి కఠినంగా శిక్షించాలి ▶▶ బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలి ▶▶ బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃరాష్ట్రంలో రోజు రోజుకు బిసిలు, బహుజనులపై దాడులు పెరుగుతున్నాయని, కుమ్మెర మల్లన్న స్వామి ఆలయ ఘటన హేయమైన చర్య అని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న స్వామి ఆలయ దర్శనానికి వచ్చిన విలుకేశ్వరం చాకలి చంద్రకళ తన కుమారుడు గణేష్, కోడలు మాణిక్య రెండు నెలల పసి పాప తో కలిసి స్వామి వారి దర్శనానికి వచ్చిన వారిపై అగ్రవర్ణ దురహంకారులు భౌతిక దాడులకు పాల్పడడం, కుల పేరుతో దుర్భాషలాడడం బాదాకరమైన విషయమన్నారు. పసి పాపపై దాడి చేసిన నిందితులను రిమాండ్కుతరలించాలని డిమాండ్ చేశారు. మల్లన్న స్వామి ఆలయంలో అగ్రవర్ణాలు కుట్ర పూర్వకంగానే దాడులు చేశార ని ఆరోపించారు. స్థానిక సర్పంచ్ అతని అనుచరులతో పాటు దాడులకు పాల్పడిన వారందరిని రిమాండ్కు పంపించాలని, నిందుతులను కఠినంగా శిక్షించాలని అజయ్కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు.

## కుమ్మెర ఆలయం ఘటన అమానుషం

▶▶ నిందితులను కఠినంగా శిక్షించాలి ▶▶ బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్గ్రేసియా చెల్లించాలి ▶▶ జాతీయ భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ముద్దంగుల బాలరాజు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃనాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మల్లన్న జాతరలో రజక జాతికి చెందిన భార్యాభర్తలిద్దరిని గ్రామానికి చెందనటువంటి సర్పంచ్ ఇతర రెడ్డి సోదరులు చాలా ఘోరంగా అవమా నించి కొట్టడం, చిత్ర హింసలకు గురిచేయడం హేయమైన చర్య అని జాతీయ భవన నిర్మాణ కార్మికుల సేవా సంఘం నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ముద్దంగుల బాలరాజ్ పేర్కొన్నారు. రెండు నెలల పసి పాపని చూడకుండా కాలితో తన్నుతూ పసి పాప మృతికి కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితులను రెండు గంటల పాటు బందించి చితక బాదడం. కులం పేరుతో దూషించడం అమానుషమని, సభ్య సమాజం తలదించుకునే విధంగా పాశవికంగా వ్యవహరించిన నిందితులను రిమాండ్చేయాలని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బాలరాజు డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పెత్తందారులకు కొమ్ము కాసిన అధికారులపైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## మధురానగర్లో ప్రమాదవశాత్తు 4వ అంతస్థు నుండి పడి కార్మికుడు మృతి



సీతాఫలమండి, మేజర్ న్యూస్: వారాసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని మధురానగర్ లో మంగవరం మధ్యాహ్నం సుమారు 13:00 గం.లకు, సిద్ధిపేటకు చెందిన బశెట్టి రాజు (41 ఏళ్లు) అనే వ్యక్తి ప్రమాదానికి గురయ్యారు. ఎస్.ఆర్. హాస్పిటల్ సమీపంలో నిర్మాణంలో ఉన్న ఒక భవనం నాలుగో అంతస్తులో గోవా స్టిక్స్ తొలగిస్తుండగా ఆయన ప్రమాదవశాత్తూ కాలు జారి కింద పడిపోయారు. తెలిపిన వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని ఆయన మృతదేహాన్ని ప్రస్తుతం గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. పోలీసులు ఇప్పటికే వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యుల నుండి ఫిర్యాదు అందిన తర్వాత, దాని ఆధారంగా కేసు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## మల్కాజిగిరిలో ఘనంగా 'పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాబియాన్' కార్యక్రమం

### ప్రజా సమస్యలపై కొట్లాడితేనే నాయకులకు, ప్రజలతో మంచి అనుబంధం : ఎంపీ ఈటల రాజేందర్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాబియాన్ - 2026 మంగళవారం మల్కాజిగిరిలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే ఎన్ వీవీ ఎస్ ప్రభాకర్,రాష్ట్ర నాయకులు అమర్నాథ్, మహేందర్, జిల్లా కార్యవర్గం, డివిజన్ అధ్యక్షులు,కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై కొట్లాడినప్పుడు మాత్రమే ప్రజలకు నాయకులకు మధ్య అనుబంధం ఏర్పడుతుంది. అప్పుడే పరస్పర విశ్వాసం కలుగుతుంది. రక్తసంబంధం కంటే వర్గ సంబంధం, పార్టీ సంబంధం గొప్పది, మనది కాషాయ వర్గం. ఒక కార్యకర్తకు ఆపద వస్తే మిగతా అందరూ అడ్డుపడి సహాయపడ తారు. అందుకే మన మధ్యలో కడుపునిండా మాట్లాడుకునే సంబంధాలు ఉండాలి. శత్రు వుతో కొట్లాడేటప్పుడు మనమందరం కలిసి కట్టుగా ఉండి రాజీ పడకుండా కొట్లాడాలి. సెలయేర్లు అన్నీ కలిసి గోదారి అయినట్లు, ఈ శిక్షణ తరగతులు, మన సమావేశాలు అన్నీ కలిసి ప్రజల విశ్వాసం పొంది ప్రజల చేత ఎన్నుకోబడి ప్రజలకు నాయకత్వం వహించి మంచి పరిపాలన అందించడమే భారతీయ జనతా పార్టీ కర్తవ్యమన్నారు. 370 ఆర్టికల్ రద్దు, రామమందిర నిర్మాణం ఇలాంటి ఎన్నో పరిష్కారానికి నోచుకోలేని జటిలమైన సమ స్యలను మోడీ ప్రధాని అయ్యాక తీర్చగలి గారు. సుపరిపాలన అందిస్తున్నారు. భారత ఔన్నత్యం పెంపొందించారు. అధికారం ఉంటే నే మనం ఆశించినవి సాధించగలు గుతామని ,కుట్రలు, కుతంత్రాలు, ప్రలోభాలు ఉన్న ఈ కలియుగంలో వాటిని అధిగమించి గెలిచే సత్తా సంపాదించుకోవాలన్నారు. గెలుపే గీటురాయి. ఆ దిశగా నాయకులు కార్యకర్త లు నిరంతరం శ్రమించాలని కోరుతున్నాను. మనందరం అన్నదమ్ముల్లాగా పరస్పరం గౌర వించుకుంటూ రాజీలేని పోరాటం చేద్దామని ఎంపి ఈటల రాజేంధర్ పిలుపునిచ్చారు.

## బాల్య వివాహ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆవరణలో ఐసిడిఎస్ పి.ఓ.యూనిట్,ఎన్జీవో సౌజన్యంతో చేపట్టే బాల్య వివాహ విముక్తి రథాన్ని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతోకల్సి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాఠశాలలు,మురికివాడలు,పబ్లిక్ అధికంగా ఉన్న సర్కిల్‌లలో ప్రజలకు ఏక్కువగా బాల్య వివాహాల నిర్మూలన అవగాహన కల్పించాలన్నారు. చిన్న వయస్సులో బాలికలు పెళ్ళిళ్లపై జరిగే నష్టాలను క్లుప్తంగా వివరించాలని, బేటి బచావో-బేటి పడావో అనే నినాదంను ముందుకు తీసుకెళ్ళాలన్నారు. జిల్లాలోని ఈ వాహనంద్వారా 100 రోజులపాటు ఆనేక ప్రాంతాల్లో సంబంధిత అధికారులతో అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సి.డి.పి.వో. నాగమణి, డి.సి.పి.ఓ. శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మసీదు బండ కుడి కుంట చెరువు సుందరీకరణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదుబండలో గల కుడి కుంట చెరువును ఝుష్ట్రవ చీ+టా కల్పన రమేష్ ఆధ్వర్యంలో, ఇన్ఫోసిస్ ఐటీ సంస్థ సౌజన్యంతో చేపడుతున్న సుందరీకరణ, అభివృద్ధి పనులను ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో 64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. చెరువుల సుందరీకరణ ద్వారా వర్షపు నీటిని సంరక్షించడం తో పాటు జీవ వైవిధ్యం పెంపొందుతుందని, పర్యావరణ సమతుల్యత కాపాడబడుతుందని పేర్కొన్నారు. చెరువులను సంరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, చెరువులను అభివృద్ధి చేసే సంస్థలు సమాజానికి విశేష సేవ చేస్తున్నాయని ప్రశంసించారు.ఝుష్ట్రవ చీ+టా , ఇన్ఫోసిస్ సంస్థల కృషితో కుడికుంట చెరువు రూపురేఖలు మారిపోయాయని, గతంలో మురికి కూపంలా ఉన్న చెరువును స్వచ్ఛమైన, సుందరమైన వాతావరణంతో పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా చెరువు కట్టపై మొక్కలు నాటడం జరిగింది.చెరువు కట్టపై ఏర్పాటు చేసిన వాకింగ్ ట్రాక్ కాలనీ వాసులు, వృద్ధులు, చిన్నారులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ప్రజలు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చెరువు పరిసర ప్రాంతాలను హరితవనంలా తీర్చిదిద్దడం జరుగుతుందని, ప్రధాన రహదారులు, కాలనీ అంతర్గత రోడ్ల వెంట మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా ఔషధ మొక్కలు, పండ్ల మొక్కలు నాటడం ద్వారా ప్రజలకు ప్రయోజనం కలిగించడమే లక్ష్యమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని



పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం మరియు వాటిని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్, మల్లేష్ యాదవ్, రాములు, మల్లేష్, పవన్, కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.



సికింద్రాబాద్ ఆవుల మందలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ జీర్ణోద్ధరణ పూర్వక పునః ప్రతిష్ట మహా కుంభాభిషేకం మహోత్సవాలు మూడవ రోజు ఘనంగా జరిగాయి. ఉదయం చతుర్వేద స్వస్తి, వివిధ దేవతా మంత్ర అనుష్టానములు, స్థాపిత దేవా మంత్ర హవనములు, హారతి, మంత్ర పుష్పము, సాయంత్రం యాగమండప దేవా మం త్ర హవనములు, సంభారహోమములు, దీక్షాహోమములు, ప్రధాన దేవతా మం త్ర హవనములు, పంచగవ్యాధి. వాస పూర్వక జలాధివాసములు, హారతి, మం త్ర పుష్పము, తీర్ధ ప్రసాద వితరణ గావించారు.

**సికింద్రాబాద్, మేజర్ న్యూస్**

## పాటిగడ్డ ఫ్లైఓవర్ మార్గాన్ని పున ఃసమీక్షించాలి

### జీహెచ్ఎంసీ కమిషనర్‌కు డాక్టర్ కోట నీలిమ



అమీర్ పేట,మేజర్ న్యూస్:పాటిగడ్డ కాలనీ నుంచి రసూల్ పుర జంక్షన్ వరకు ప్రతిపాదించిన ఫ్లైవోవర్ నిర్మాణ మార్గాన్ని పునఃపరిశీలించాలని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ డిమాండ్ చేశారు. మంగళవారం ఆమె స్థానికులతో కలిసి జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ కు వినతిపత్రం సమర్పించారు.నెక్లెస్ రోడ్ నుంచి పాటిగడ్డ వరకు తలపెట్టిన ఈ ప్రాజెక్టు ప్రస్తుత ప్రణాళిక ప్రకారం సాగితే వందలాది పేద కుటుంబాలు నిరాశ్రయులవుతారని, ముఖ్యంగా 40కి పైగా ఇండ్లతో పాటు చారిత్రక వారసత్వ కట్టడాలు ధ్వంసమయ్యే ప్రమాదం ఉందని ఆమె కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా స్థానికులు రూపొందించిన ప్రత్యామ్నాయ రూట్ మ్యాప్‌ను కోట నీలిమ అధికారులకు అందజేశారు. అభివృద్ధి పేరుతో సామాన్యుల ఇండ్లను, వారసత్వ సంపదను బలి పెట్టకూడదన్నారు.ప్రజలకు తక్కువ నష్టం కలిగేలా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని కోరారు. స్థానికుల అభ్యర్థనలను సానుకూలంగా పరిశీలించి, ప్రాజెక్టు రీ-డిజైనింగ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాటిగడ్డ ప్రాంత వాసులు పాల్గొన్నారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా

ఆసక్తి గల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# కలాసిగూడలో ఘనంగా ప్రింటర్స్ డే వేడుకలు

**● మక్తల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ● మహిళలకు 5 వేల రూపాయల విలువైన మ్యామోగ్రఫీ పరీక్షలు ఉచితం**



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : ప్రింటింగ్ మెషిన్ ఆవిష్కర్త జోహన్నస్ గూటన్బర్గ్ జయంతి(ప్రింటర్స్ డే )ను ప్రింటర్స్ మంగళవారం కలాసిగూడలో ఘనంగా నిర్వహించారు.మక్తాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహంకాళి సిఐ రవి కుమార్, ప్రింటర్స్ పాల్గొని జోహన్నస్ గూటన్బర్గ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలాసిగూడ కమ్యూనిటీ హాల్లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ఎల్లపుడు వినియోగించుకోవాలని వారన్నారు.పిఆర్ఓ శ్రీలత ఆధ్వర్యంలో యశోద, డిడిఎచ్ రెనోవా, డా అగర్వాల్, క్లోవ్ డెంటల్ ల నుండి పలువురు వైద్య బృందం ఈ శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు,ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మక్తాల జలంధర్ గౌడ్ మాట్లాడుతూ ప్రింటింగ్ మెషిన్ ఆవిష్కర్త జోహన్నస్ గూటన్బర్గ్ జయంతి సందర్భంగా ఆయన స్మృత్యర్థం ఈ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు. గత 17 సంవత్సరాలుగా ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపును నిర్వహిస్తుమన్నారు. ఈ క్యాంపులో కంటి,దంత,ఆర్థోపెడిక్, కార్డియాలజీ, ఈసీజీ, జనరల్ ఫిజిషియన్, గైనకాలజిస్టు వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. అదనంగా మహిళలకు 5 వేల రూపాయల విలువైన మ్యామోగ్రఫీ పరీక్షలను ఉచితంగా చేశారు. ఉదయం 9 నుంచి 3 గంటల వరకు జరిగిన ఈ క్యాంపులో 2 వందల మందికి పైగా స్థానికులు, చుట్టుపక్కల ప్రాంతాలవాసులు ఈ క్యాంపును వినియోగించుకున్నారు. ఈ క్యాంపులో పాల్గొన్న వారికి నిర్వాహకులు తులసి మొక్కలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి మక్తాల శేఖర్ గౌడ్,సభ్యులు జెవి. సూర్యప్రకాష్, హరి కుమార్, శివ కుమార్, డి. ప్రకాష్, పూర్ణ చందర్, బి. ఆంజనేయులు, నర్సింహ చారి, వేణు గోపాల్, రాజు, శ్రవణ్ కుమార్, సుబ్రమణ్యం, ప్రసన్న కుమార్,బీఆర్ఎస్ నాయకులు వంజరపు ఆంజనేయులు, కాంగ్రెస్ నేత కే. సురేష్, సోషల్ వర్కర్ బాబూరావు, జగత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి కాలనీలో పార్క్‌లో ఆలయ నిర్మాణంపై వివాదం

## సామరస్యంతో పరిష్కారం కోరుతున్న నివాసులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కొమరం భీం పార్క్ పరిధిలో ఆలయ నిర్మాణం అంశం వాసవి కాలనీలో చర్చనీయాంశంగా మారింది. కాలనీ వాసులందరి అభిప్రాయం తీసుకొని, కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా దేవాలయ అభివృద్ధి చేపట్టాలనే ఉద్దేశంతో సమావేశాలు నిర్వహిస్తున్నామని స్థానికులు తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానికులు మాట్లాడుతూ వాసవి కాలనీ ప్రజలందరి అభిప్రాయం తీసుకొని గుడి నిర్మించాలని కోరినట్లు తెలిపారు. అయితే, ఈలోపు రాత్రికి రాత్రే ఆంజనేయస్వామి విగ్రహం ప్రతిష్ఠించబడినట్లు వారు పేర్కొన్నారు. అనంతరం పార్క్‌లో కొన్ని చెట్లను తొలగించి రేకుల షెడ్ నిర్మాణం, ఫ్లోరింగ్ టైల్స్ దారి ఏర్పాటు చేసినట్లు ఆరోపించారు. ఈ విషయంపై విగ్రహం ఏర్పాటు చేసిన వారితో మాట్లాడి, కమిటీ ఏర్పాటు చేసి సామరస్యంగా ముందుకు వెళ్లాలని పలుమార్లు కోరినప్పటికీ స్పందన రాలేదని తెలిపారు. మరోవైపు, తాము కూడా వాసవి కాలనీ వాసులమేనని, వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ కోసం స్థల పరిశీలనకు వెళ్లినప్పుడు, పార్కింగ్ సమస్యలు వస్తాయనే కారణంతో కొందరు అడ్డుకున్నారని ఆరోపించారు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇది ప్రభుత్వ పార్క్ లో నిర్మాణాలు సరైనవి కావని, ఇరు వర్గాలు సామరస్యంగా మాట్లాడుకొని సమస్యను పరిష్కరించుకోవాలని సూచించినట్లు సమాచారం. ఈ వ్యవహారం పూర్తిగా వాసవి కాలనీకి సంబంధించినదని, కొంతమంది వ్యక్తులు వ్యక్తిగత ప్రయోజనాల కోసం దీనిని వక్రీకరించి రాజకీయ, కుల, ప్రాంతీయ కోణాల్లో ప్రచారం చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకర్ గుప్తా, దత్తయ్య, ప్రవీణ్, బాల్ రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 25వ తేదినుంచి మార్చి,18వ తేదివరకు నిర్వహించే

# ఇంటర్మీడియేట్ పరీక్షలకు సర్వం సిద్ధం- డి. ఓడెన్న

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఫిబ్రవరి,25వ తేదినుంచి మార్చి,18వ తేదివరకు ఇంటర్మీడియేట్ పబ్లిక్ పరీక్షలు జంట నగరంలో నిర్వహిస్తున్నందున,అందుకుగాను పరీక్ష కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లను సర్వం సిద్ధం చేసినట్లు హైదరాబాద్ జిల్లా ఇంటర్మీడియేట్ ఏడ్యుకేషనల్ ఆఫీసర్,ఇంటర్మీడియేట్ డిస్ట్రిక్ట్ ఏగ్జామ్ కమిటీ కన్వీనర్ డి. ఓడెన్న తెలిపారు. జంట నగరంనుంచి 1,76,313 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నారని,ఇందుకుగాను జంట నగరంలో 217 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పూర్తి వివరాలను వెల్లడించారు. పరీక్షలు సజావుగా నిర్వహించడానికి ప్రభుత్వ జూనియర్ కళాశాలలు,ప్రభుత్వ అనుబంధ జూనియర్ కళాశాలలతో జూనియర్ లెక్చరర్లుగా విధులు నిర్వహి స్తున్న వారిని పరీక్ష కేంద్రానికి ఒకరు చొప్పున 217 మంది చీఫ్ సూపరింటెండెంట్,217 మంది డిపార్టుమెంట్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 217 పరీక్ష కేంద్రాలను 29 సెగ్మెంట్లుగా విభజించి,29 పోలీస్ స్టేషన్లకు అనుసంధానం చేయడం జరిగిందని, పోలీస్ స్టేషన్లలో ప్రశ్నపత్రం డిపాజిట్ చేయడానికి అనుసంధానం చేయబడిన పరీక్ష కేంద్రాలకు ప్రశ్న పత్రాలను అందించడానికి,పరీక్షల నిర్వహణలో సి.ఎస్. అండ్ డి.ఓ.లకు సత్వర సహాయ సహకారాలు అందించడానికి 45 మంది కస్టోడియన్లనుకూడా నియమించడం జరిగిందన్నారు. టి.జి.బి.ఐ.ఈ. కార్యదర్శి శ్రీకృష్ణ ఆదిత్య గారు ఇంటర్మీడియేట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణకు జిల్లా డి.ఐ.ఈ.ఓ. డి. ఓడెన్న గారి ఆధ్వర్యంలో నియమించడం జరిగిందన్నారు. పరీక్షల్లో ఏలాంటి అవకతవకలు జరుగకుండా ప్రశాంతంగా నిర్వహించేలా చూడడానికి హయ్యర పవర్ కమిటీనికూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిని పరీక్ష కేంద్రాలను నిశితంగా పరిశీలించడానికి నలుగురు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించడం జరిగిందని, ఇందులో ఇంటర్మీడియేట్‌కు సంబంధించిన ఒక సీనియర్ లెక్చరర్,పోలీస్ డిపార్ట్‌మెంట్ నుంచి ఏ.ఎస్.ఐ. క్యాడర్‌కు తక్కువ కాకుండా, ఒక ఆఫీసర్,రెవెన్యూ డిపార్టుమెంట్‌నుంచి డిప్యూటీ తహసిల్దార్ క్యాడర్‌కు తక్కువ కాకుండా డిపార్టుమెంట్‌నుంచి డిప్యూటీ తహసిల్దార్ క్యాడర్‌కు తక్కువ కాకుండా ఒక అధికారి విధులు నిర్వహిస్తారన్నారు. గత ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరంకూడా జంట నగరాల్లోని 217పరీక్ష కేంద్రాల్లో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసి,217 పరీక్ష కేంద్రాల్లో సి.సి. కెమెరాలు ఏర్పాటు చేసి,వాటిని నాంపల్లిలోని ఇంటర్మీడియేట్ బోర్డుతో ఏర్పాటుచేసిన "కమాండ్ -కంట్రోల్ కు అనుసంధానం చేయడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే విద్యార్థులందరు ఏలాంటి ఆందోళనకు గురికావద్దని, మానసికంగా ప్రశాంతంగా జరిగేలా చూసుకోవాలని,ఈ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9.00 గంటలనుంచి మధ్యాహ్నం12.00 గంటలకు నిర్వహించబడుతుందన్నారు. విద్యార్థులు సరైన ఆహారం తీసుకుని ఉదయం 8.30 నిమిషాలలోపు పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా చూసుకోవాలన్నారు. మానసిక ఆందోళనకు విద్యార్థులు దూరంగా వుంటే పరీక్షలను ప్రశాంతంగా వ్రాసి తప్పకుండా ఉత్తీర్ణతను సాధించాలన్నారు.



# ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్లు ఇవే!!

ఆర్టీసి రక్షణ కోసం, సంఘాల కోసం,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై సమస్యల సాధన కోసం సర్కారు పై సమరం ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని ఆర్టీసీ జ్ఏసీ నిర్వహించింది. ఇందిరాపార్కు"ధర్నా చౌక్ లో ధర్నా చేశారు **ఆర్టీసీ ఉద్యోగుల డిమాండ్లు ఇవే–**
1. ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలి.2. 2021 వేతన సవరణ 30% ఫిట్మెంట్ తో అమలు చేయాలి. 3. మహాలక్ష్మి పథకం కింద ప్రభుత్వం ఇవ్వాల్సిన డబ్బులు ప్రతినెల 350 కోట్లు కోత విధించకుండా చెల్లించాలి ప్రభుత్వం ఇవ్వవలసిన పాత బకాయిలు సుమారు 2 వేల 500 కోట్లు వెంటనే విడుదల చేయాలి).4. ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి / బెడ్ విన్నర్ స్కీంలో పనిచేస్తున్నవారందరిని రెగ్యులర్ 'చేయాలి, ఈ పోస్టులను పర్మినెంట్ ఉద్యోగాల కింద భర్తీ చేయాలి.5. ట్రేడ్ యూనియన్లపై ఆంక్షలు ఎత్తివేయాలి / గుర్తింపు సంఘ ఎన్నికలు నిర్వహించాలి.6. అన్ని కేటగిరీలలో పని చేస్తున్న ఉద్యోగులపై అధిక పనిభారాలు తగ్గించాలి.7. ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వమే కొని ఆర్టీసికి ఇవ్వాలి / ఆర్టీసి స్థలాలను ఈవీ బస్సులకు ఇవ్వరాదు.8. మహిళా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి.9. రద్దీకనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలి / అన్ని కేటగిరీలలోని ఖాళీలను భర్తీ చేయాలి.10. రిటైరైన ఉద్యోగుల బకాయిలను అన్నిటినీ చెల్లించాలి.టి.జి.ఎస్ ఆర్టీసి జాయింట్ యాక్షన్ కమిటీదర్నాలో ఈ డిమాండ్స్ పెట్టారు:


**ముషీరాబాద్‌మేజర్ న్యూస్**

# నగదు రహిత వైద్య సేవలపై హర్షం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఉద్యోగులు, పెన్షనర్లకు అపరిమితమైన నగదు రహిత వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకం , మానవత్వ పరిపాలనకు నిదర్శనమని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకం కొమురెల్లి హర్షం వ్యక్తం చేశారు. ఒక్క రూపాయి ప్రీమియం లేకుండా ఉద్యోగులతో పాటు పెన్షనర్లకు కూడ ప్రమాద భీమా సౌకర్యం కల్పించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. పెన్షనర్లకు ఆరోగ్య కార్డులు ఇచ్చి ప్రైవేటు, కార్పొరేట్ హాస్పటల్స్ లలో అపరిమిత ఉచిత వైద్యం అందించాలనే సింగిల్ అజెండాతో మహిళా సంఘము స్థాపించి అన్ని ఉద్యోగ సంఘాలు, పెన్షనర్ల సంఘాలను కదిలించిన మహిళా పెన్షనర్ల సంఘం అధ్యక్షురాలు రెడ్డి ఉమాదేవితో పాటు ఉద్యోగ జేఏసీ నేతల కృషి విశేషమన్నారు . రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం గోపన్ పల్లిలోని సర్వే నంబర్లు 36 & 37 లలో బీటీఎన్జీవో గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీకి కేటాయించిన 189.11 ఎకరాల భూమిని భూమిని తిరిగి కేటాయించి సొసైటీ సభ్యులైనా పెన్షనర్లకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సంఘం ప్రధాన కార్యదర్శి టి.అశోక్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి జి.సూర్యకళ, సంయుక్త కార్యదర్శి కె.జానకి బాయి, కోశాధికారి కె.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# సన్మానం!



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ భాగ్య లక్ష్మీ గుడి ని కరీంనగర్ లో గెలిచిన బీజేపీ కార్పొరేటర్లు తో సహా దర్శించారు. ఆ సమయంలో బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతా మూర్తి కి అమ్మ వారి శాలువ ను బహూకరించిన కేంద్ర మంత్రి మరియు గుడి ట్రస్టీ శశి, అర్చకులు. కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్ తో సహా అందరు కార్పొరేటర్లు భాగ్య లక్ష్మీ గుడి ని సందర్శించి అమ్మా వారి ఆశీస్సులు పొందారు.:

**ముషీరాబాద్‌మేజర్ న్యూస్**

# జిల్లాల ఎస్పీల వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్రంలో జరుగనున్న ఇంటర్మీడియేట్-ఎస్.ఎస్.సి. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్ష ప్రారంభంలో తర్వాత ఐదు నిమిషాల వరకు హాజరయ్యేందుకు తగిన అనుమతిని ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం ఇంటర్,పదవ తరగతి పరీక్షల నిర్వహణపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు,జిల్లా ఏస్పీలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ప్రత్యేకంగా వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో విద్యా శాఖ కార్యదర్శి యోగితారాణా,ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ ఫిబ్రవరి,25వ తేదినుంచి ఇంటర్ పరీక్షలు ,మార్చి,14వ తేదినుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతున్నాయని, ఈ పరీక్షల నిర్వహణలో ఏలాంటి అవకతవకలు లేకుండా పకడ్బందిగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను,ఏస్పీలను ఆదేశించారు. ఈసారి పరీక్షలకు నిర్ణీత సమయానికన్నా ఐదు నిమిషాల తర్వాత కూడా పరీక్ష కేంద్రాలకు విద్యార్థులను అనుమతిస్తూ తగిన నిర్ణయం తీసుకున్నామని, ప్రతి పరీక్ష కేంద్రంవద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. గతంలో ఉన్న వివాదస్పద పరీక్ష కేంద్రాలపై మరింత విజిలెన్స్‌గా ప్రత్యేక దృష్టిని సారించాలని,ప్రతి పరీక్ష కేంద్రంలో కనీస సౌకర్యాలైన తాగునీరు,విద్యుత్, టాయిలెట్‌ల సౌకర్యాలు కల్పించడంతోపాటు సి.సి.టి.వి.లను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి కేంద్రంలో ఒక ఏ.ఎన్.ఎం.,ఫస్ట్ ఏయిడ్ కిట్‌లనుకూడా ఏర్పాటు చేయాలని,ఏ ఒక్క విద్యార్థికూడా నేలపైన కూర్చోని పరీక్ష రాయకూడదని,అన్ని కేంద్రాలో బెంచీలు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల నిర్వహణలో పోలీస్,రెవెన్యూ తదితర శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలన్నారు. విద్యా శాఖ అధికారులు కాకుండా ఇతర శాఖల అధికారులతో సిట్టింగ్ స్క్వాడ్,ఫ్లయింద్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా ప్రసంగిస్తూ ఈసారి ఇంటర్ పరీక్షలకు 4,89,055 మంది ఫస్ట్ ఈయర్,4,53,832 మంది రెకండ్ ఈయర్ విద్యార్థులు పరీక్షకు హాజరుఅవుతున్నారని, పదవ తరగతి పరీక్షలకు 5,28,239 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని ఆమె తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సెల్‌ఫోన్‌లు,ఇతర ఏలక్ట్రానిక్ గాడ్జెట్‌లను అనుమతించడంలేదని,కేవలం పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌కుమాత్రమే ఏమర్జెన్సీ పరిస్థితుల్లో ఉపయోగించడానికి సెల్‌ఫోన్‌ను అనుమతిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రంవద్ద మొదటి సారిగా క్లోక్ రూమ్‌లను ఏర్పాటు చేస్తున్నామని, ఏ పరీక్ష కేంద్రంలోనైనా ఏవిధమైన అవకతవకలకు పాల్పడితే సంబంధిత అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు చేపట్టనున్నట్లు ఆమె హెచ్చరించారు. ప్రతి పరీక్ష ప్రశ్న పత్రాలనికి క్యూ.ఆర్. కోడ్, సీరియల్ నెంబర్ ఉంటుందని, పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందుగా మాత్రమే ప్రశ్న పత్రాలను ఓపెన్ చేయాలని ఆమె స్పష్టం చేశారు. ఈసారి మొదటి సారిగా విద్యార్థుల హాల్ టిక్కెట్లను వాట్సాప్‌ద్వారా పంపడమేగాకుండా వెబ్‌సైట్‌ద్వారా డౌన్‌లౌడ్ చేసుకునే సౌకర్యాన్న కల్పించడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్లను ఆమె ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి,డిఆర్ఓ వెంకటాచారి,జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి, జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి ఓడ్డెన్న, సంక్షేమ అధికారులు జి. ఆశన్న, ప్రవీణ్‌కుమార్, కోటాజీ, ఇలియాస్ అహ్మద్,డిఎంహెచ్ఓ డా. వెంకటి, ఆర్టీసి, బల్దియా, పోస్టల్ శాఖ, పోలీస్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మ చైతన్యకు డాక్టరేట్

## ఘనంగా సన్మానించిన కార్పొరేటర్ పి. విజయరెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 24: ఖైరతాబాద్ డివిజన్, మహాభారత్ నగర్‌కు చెందిన శ్రీ నిమ్మ చైతన్య ప్రతిష్టాత్మకమైన డాక్టరేట్ పట్టా పొందారు. మద్రాసులోని దక్షిణ భారత హిందీ ప్రచార సభ (డీమ్డ్ యూనివర్సిటీ) నుండి హిందీ విభాగంలో ప్రొఫెసర్ భల్విందర్ కౌర్ పర్యవేక్షణలో ఆమె పరిశోధన పూర్తి చేశారు. ఎకిస్వి సధికే హిందీ నాటకోమే సామాజిక్ యదార్థ్ అనే అంశంపై ఆమె చేసిన విశేష పరిశోధనకు గాను యూనివర్సిటీ ఈ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఇంటికి వెళ్లి సన్మానించిన విజయరెడ్డి: చైతన్య విజయాన్ని అభినందిస్తూ, ఖైరతాబాద్ కార్పొరేటర్, మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి పి. విజయరెడ్డి వారి నివాసానికి వెళ్లారు. అక్కడ డాక్టర్ చైతన్యను పూల బొకే మరియు శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకే ఇంట్లో ఇద్దరు డాక్టర్లు – అరుదైన గౌరవం: ఈ సందర్భంగా విజయరెడ్డి మాట్లాడుతూ.. “ఒకే కుటుంబం నుండి భార్యాభర్తలు ఇద్దరూ డాక్టరేట్ సాధించడం చాలా అరుదు, గర్వకారణం” అని కొనియాడారు. చైతన్య భర్త డాక్టర్ నిమ్మ బాబూరావు ప్రముఖ సామాజిక కార్యకర్త, కవి, రచయిత, దళిత ఉద్యమ నాయకులు. ఆయన గతంలో ఉస్మానియా యూనివర్సిటీ నుండి తెలుగు విభాగంలో డాక్టరేట్ పొందారు. ఈ సందర్భంగా విజయరెడ్డి బాబూరావు గారిని కూడా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు కాసగాని పకిరయ్య యాదవ్, ఆస సుకన్య, నర్సింగ్ రావు, బిక్షపతి, శ్రీనివాస్ కుమార్ తదితరులు పాల్గొని డాక్టర్ చైతన్య దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యార్థి నేతృత్వ సమావేశం విజయవంతం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : నగరంలోని నారాయణ స్కూల్ దిల్సుక్నగర్ బ్రాంచ్ లో విద్యార్థి నేతృత్వ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించాలనే లక్ష్యంతో పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసింది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమానికి విశేష స్పందన తెలిపారు. ఈ సమావేశంలో విద్యార్థులు తమ విద్యా పురోగతి, వివిధ ప్రాజెక్టులు, ప్రతిభా ప్రదర్శనలు మరియు భవిష్యత్ లక్ష్యాలను తల్లిదండ్రుల ఎదుట స్వయంగా వివరించారు. ప్రతి విద్యార్థి తన బలాలు, సాధించిన విజయాలు, ఇంకా మెరుగుపరుచుకోవాల్సిన అంశాలను స్పష్టంగా తెలియజేయడంతో తల్లిదండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు ఈ కార్యక్రమంలో స్పష్టంగా కనిపించాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే. కృష్ణవేణి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ, విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే క్రమశిక్షణ, నిరంతర కృషి, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి సారిస్తూ ముందుకు సాగాలని ఆమె ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం హేమాంబర్, ఆర్ఐ రవి ప్రసాద్, ఈచాంప్స్ పరిశోధనాభివృద్ధి విభాగానికి చెందిన మహేశ్వరి, కోఆర్డినేటర్ గాయత్రి, వైస్ ప్రిన్సిపల్ ఐశ్వర్యతో పాటు ఉపాధ్యాయులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తల్లిదండ్రులు పిల్లలతో కలిసి వివిధ ఆటలు, కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా పాఠశాల తల్లిదండ్రుల మధ్య అనుబంధం మరింత బలపడిందని నిర్వాహకులు తెలిపారు.



## గ్రీన్ కాన్సర్ట్ – జీరో ప్లాస్టిక్ 2040 కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ కె. ఉషారాణి

గండిపేట్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24) గ్రీన్ కాన్సర్ట్– జీరో ప్లాస్టిక్ 2040 కార్యక్రమాన్ని మంగళవారం శిల్పకళ వేదికలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నార్సింగి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కె.ఉషారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రీన్ కాన్సర్ట్ స్వచ్ఛంద సంస్థ వారు మనదేశంలో 2040 నాటికి ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు చేపడుతున్న కార్యక్రమం అభినందనీయమని కొనియాడారు. నేటి సమాజంలో ప్లాస్టిక్ వాడకం తీవ్రంగా పెరిగిపోయిందని . ప్రస్తుతం ప్లాస్టిక్ నియంత్రించలేక పోతే భవిష్యత్తులో వాతావరణంలో పెను ప్రమాదాల సంభవించే అవకాశం ఉందని తెలిపారు. జీరో ప్లాస్టిక్ రహిత సమాజం కొరకు గ్రీన్ కాన్సర్ట్ సంస్థ కు తమ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని వెల్లడించారు.

## సైబర్ మోసాలతో అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై దయాకర్ రెడ్డి

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24): సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి, జాగ్రత్తలు పాటించాలని ఎస్సై దయాకర్ రెడ్డి సూచించారు. ఈ మేరకు మంగళవారం పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధి,రావిర్యాల గ్రామం, కళాజ్యోతిలో సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 100 మందికి పైగా సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ. డిజిటల్ అరెస్ట్ లు, లోన్ యాప్ మోసాలతో జాగ్రత్త వహించాలన్నారు. సైబర్ మోసగాళ్లు ఫోన్లకు మెసేజ్లు పంపుతున్నారని, అలాంటి లింకులను క్లిక్ చేయవద్దని, అపరిచితుల కాల్స్ కు స్పందించొద్దని, ఓటిపి పాస్ వర్డ్ లు చెప్పవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పహాడీ షరీఫ్ పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# సేఫ్ డ్రైవింగ్ ... సేవ్ లైఫ్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వాహనాలను నడిపేటప్పుడు రోడ్ సేఫ్టీ నిబంధనలను పాటిస్తే ప్రాణాలను నిలుపుకోవచ్చని ఖైరతాబాద్ జోన్ ట్రాఫిక్ ఏసిపి మోహన్ కుమార్ అన్నారు. ఈ మేరకు మంగళవారం కోఠి డిఎంహెచ్ఎస్ ఎరైవ్ .. ఎలైవ్ పేరిట రోడ్ సేఫ్టీ అవగాహన 2026 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వాహనదారులకు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ , సీట్ బెల్ట్, రోడ్డు సిగ్నల్స్ పాటించాలని తెలిపారు. తాగి వాహనం నడపొద్దు అని కోరారు. సుమారు వందమంది వాహనదారులతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆర్ఐ సిద్ధార్థ నాయక్, సబ్ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24): సులువుగా డబ్బులు సంపాదించాలనే దురుద్దేశంతో గంజాయి విక్రయిస్తున్న ఓ వ్యక్తి పహాడీ షరీఫ్ పోలీసులకు పట్టుబడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బీహార్ రాష్ట్రానికి చెందిన నిందితుడు మార్కండే రామ్ అలియా స్ మనోజ్ తివారి(50) కొన్ని సంవత్సరాల క్రితం బాలాపూర్ మండలం, జల్ పల్లి సర్కిల్ శ్రీరామ కాలనీకి వచ్చి నివాసముంటున్నాడు. సులువుగా డబ్బు సంపాదించాలనే దురుద్దేశంతో మనోజ్ తివారి బీహార్ రాష్ట్రం నుండి గంజాయి తీసుకొచ్చి శ్రీరామ కాలనీలో విక్రయిస్తున్నాడు. విశ్వనీయ సమాచారంతో పహాడి షరీఫ్ పోలీసులు మంగళవారం నిందితుడిని చాకచక్యంగా పట్టుకొని, అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపారు.

# అక్షర చిట్ ఫండ్ బాధితుల ధర్నా!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :అక్షర చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు అక్షర టౌన్‌షిప్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల ఆర్థిక మోసాలను విచారించి దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ బాధితు లు ఇందిర పార్క్ ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహంచారు.

. కనకదుర్గ తదితర చిట్ఫండ్ కంపెనీల యాజమాన్యాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలి బాధితులకు న్యాయం చేయుటకు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారికి తెలంగాణ చిట్ ఫండ్ కంపెనీల బాధితుల సంఘం వినతి పత్రాన్ని సంఘం గౌరవ అధ్యక్షురాలు పశ్య పద్మ, ప్రధాన కార్యదర్శి వజ్రాల అరుణ, విజయలక్ష్మి పండిట్, కొండారెడ్డి, లలితా తదితరులు ఇచ్చారని తెలిపారు

వరంగల్ కేంద్రంగా రాష్ట్రవ్యాప్తంగా 60కు పైగా బ్రాంచ్‌లతో కార్యకలాపాలు నిర్వహించిన అక్షర చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్, అక్షర టౌన్‌షిప్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు అక్షర టౌన్‌షిప్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల చేత మోసపోయిన బాధితులకు వెంటనే వారి డబ్బు వారికి ఇప్పించడానికి తగు చర్యలను తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి ని కోరారు.. అక్షర చిట్ ఫండ్ యజమాని పేరాల శ్రీనివాస్రావుఈ సంస్థల ఎండి/ సిఇఓ . పేరాల శ్రీనివాస్ రావు నమోదిత మరియు నమోదు చేయని చిట్లను నిర్వహించి వేలాది మంది కస్టమర్లను చేర్చుకొని, 18 శాతం రాబడి పేరుతో ప్రైజ్డ్ సబ్స్క్రైబర్ల డబ్బును సిస్టర్ కన్సర్న్ కంపెనీల డిపాజిట్ స్కీములు మరియు భూ అడ్వాన్స్ పథకాలలో మళ్లించారు.

గత నాలుగు సంవత్సరాలుగా సంస్థ కస్టమర్లకు చెల్లింపులు చేయడంలో పూర్తిగా విఫలమైంది. సంస్థ మరియు డైరెక్టర్ల పై 100కు పైగా పోలీసు కేసులు నమోదయ్యాయని తెలిపారు

20 కు పైగా నాన్–బైలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్నాయి. యాజమాన్యం ప్రస్తుతం పరారీలో ఉందని బాధితులు తెలిపారు

చిట్ రిజిస్ట్రార్ గారు సంస్థకు చెందిన ఎఫ్‌డిఆర్‌లు మరియు మోర్టేజ్ ఆస్తులను రిలీజ్ చేయకుండా హోల్డ్‌లో ఉంచాలని స్పష్టమైన ప్రభుత్వ అధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఆ ఆదేశాలను విస్మరించి సంస్థ యాజమాన్యం ప్రభావంతో ఆ ఎఫ్‌డిఆర్‌లు మరియు మోర్టేజ్ ఆస్తులను విడుదల చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం అందుతోంది. ఇది బాధితుల ప్రయోజనాలకు తీవ్ర విరుద్ధంగా ఉండి, ప్రభుత్వ ఆదేశాలను ఉల్లంఘించే చర్యగా భావించబడుతుంది.

ఈ విషయాన్ని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి మరియు భారత రాష్ట్రపతి గారికి నివేదించాము. రాష్ట్రపతి కార్యాలయం నుండి ఈ వ్యవహారం ప్రభుత్వ సంబంధిత కార్యాలయాలకు ఫార్వర్డ్ చేయబడింది. అయినప్పటికీ ఇప్పటివరకు గణనీయమైన చర్యలు కనిపించలేదు. ఈ మోసం కారణంగా 5000కు పైగా కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ని పేర్కొన్నారు

అందువల్ల, బాధితులకు న్యాయం చేయుటకు:

సంస్థకు చెందిన చరాస్థి మరియు అచరాస్థులను తక్షణం అటాచ్ చేయుటకు, సంస్థ బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేయుటకు,యాజమాన్యాన్ని అరెస్టు చేయుటకు,చిట్ రిజిస్ట్రార్ ఆదేశాల ప్రకారం ఎఫ్‌డిఆర్‌లు మరియు మోర్టేజ్ ఆస్తులను కఠినంగా హోల్డ్‌లో ఉంచుటకు మరియు ఇప్పటికే విడుదలైన వాటిపై విచారణ జరిపించుటకు, ఎఫ్డిఆర్ లను రిలీజ్ చేసిన అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని,కేవలం చీటింగ్ కోణంలోనే కాకుండా కంపెనీస్ చట్టం మరియు ఆదాయపు పన్ను చట్ట ఉల్లంఘనల కోణంలో కూడా సమగ్ర దర్యాప్తు చేయుటకు సంబంధిత విభాగాలకు ఆదేశాలు ఇవ్వవలసిందిగా డిమాండ్ చేసాం.వేలాది బాధిత కుటుంబాలకు న్యాయం చేయగలరని ఆశిస్తూ, తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం .పూర్తిస్థాయిలో విచారించి తగు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారు చిన్న హామీని అమలు చేయాలని చిట్టి వేసిన వారందరికీ సకాలంలో డబ్బు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని నేతలు కోరారు పశ్యపద్మ.గౌరవాధ్యక్షురాలు దేవేందర్ రెడ్డి రాష్ట్ర అధ్యక్షుడు కాలేరు మొగిలయ్య ఉపాధ్యక్షుడువజ్రాల అరుణ ప్రధాన కార్యదర్శిఈ ధర్నాలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే కూ నం నేని సాంబ శివ రావు బాధితులకు సంఘీభావమ్ తెలిపారు.

## ఘనంగా ముగిసిన 2వ విడత సీఎం కప్ పోటీలు




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ గ్రామీణ క్రీడారంగాన్ని మరింత బలోపేతం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లోని మట్టిలో మాణిక్యాలైన ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి రాష్ట్ర, జాతీయ స్థాయిలకు తీసుకెళ్లడం లక్ష్యంగా తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 2వ విడత సీఎం కప్2025 పోటీలు ఈరోజు ఘనంగా ముగిశాయి. రాష్ట్రవ్యాప్తంగా క్రీడా ఉత్సాహాన్ని రెట్టింపు చేసిన ఈ పోటీలు యువతలో క్రీడాస్ఫూర్తిని నింపాయి.

జనవరి 17, 2026 నుంచి ప్రారంభమైన గ్రామీణ స్థాయి పోటీలు మండల, అసెంబ్లీ, జిల్లా స్థాయిలుగా విజయవంతంగా కొనసాగి, ఫిబ్రవరి 19 నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు శ్రీకారం చుట్టాయి. మొత్తం 44 క్రీడాంశాల్లో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించగా, గచ్చిబౌలి స్టేడియంలో 17 క్రీడాంశాలు, ఎల్బీ స్టేడియంలో 6 క్రీడాంశాలు, సరూర్‌నగర్‌లో 3 క్రీడాంశాలు నిర్వహించగా, మిగిలిన పోటీలు రాష్ట్రంలోని 11 జిల్లాల్లో విస్తరించాయి. యువ క్రీడాకారుల కేరింతలు, ప్రేక్షకుల ఉత్సాహంతో పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి.ఈ ఏడాది సీఎం కప్‌కు అపూర్వ స్పందన లభించింది. దాదాపు 5 లక్షల 40 వేల మంది క్రీడాకారులు ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోగా, రాష్ట్ర స్థాయి పోటీలకు 22 వేల మంది అర్హత సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. గ్రామీణ యువతలో క్రీడల పట్ల పెరుగుతున్న ఆసక్తికి ఇది నిదర్శనంగా నిలిచింది.

రాష్ట్ర స్థాయి పోటీల్లో ఫెన్సింగ్ ఫైల్ ఆటలో హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌కు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థి మార్గం చరిత్ తేజ్ అద్భుత ప్రతిభ ప్రదర్శించి గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల ఓఎస్‌డీ, కోచ్ సందీప్‌తో పాటు తల్లిదండ్రులు చరిత్ తేజ్‌ను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## స్కిల్ ప్యాలవర్ హ్యాకథాన్‌తో విద్యార్థుల్లో నైపుణ్యాల వికాసం



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ స్కిల్ డెవలప్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో 202526 విద్యా సంవత్సరానికి సంబంధించిన "స్కిల్ ప్యాలవర్" కార్యక్రమం మూడో దశను విజయవంతంగా నిర్వహించింది. ప్రాజెక్టు ఆధారిత, వ్యవస్థీకృత హ్యాకథాన్ రూపంలో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ఇంజినీరింగ్ అన్ని విభాగాల ప్రీ–ఫైనల్ ఇయర్ విద్యార్థులు, అలాగే బీసీఏ, ఎంసీఏ విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన ప్రాయోగిక నైపుణ్యాలను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

మూడు దశల విద్యా నమూనాలో భాగంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. మొదటి దశలో లెర్నథాన్ ద్వారా నిపుణుల మార్గదర్శకత్వంలో ఇంటరాక్టివ్ సెషన్లు నిర్వహించి, వాస్తవ జీవన సవాళ్లు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, పరిష్కారాల రూపకల్పన విధానాలపై అవగాహన కల్పించారు. రెండో దశలో అంతర్గత సమీక్ష నిర్వహించి, విద్యార్థి బృందాలు తమ ప్రాథమిక రూపకల్పనలు, ప్రూఫ్–ఆఫ్–కాన్సెప్ట్ నమూనాలను అధ్యాపకుల ముందుంచి అకాడమిక్ మూల్యాంకనానికి హాజరయ్యాయి.

మూడో దశగా హ్యాకథాన్ సమీక్షను ఫిబ్రవరి 21 మరియు 28 తేదీల్లో రెండు విడతలుగా నిర్వహిస్తున్నారు. ఇటీవల జరిగిన తొలి విడతలో విద్యార్థులు తమ పూర్తి స్థాయి ప్రోటోటైప్‌లను పరిశ్రమ నిపుణుల ముందు ప్రదర్శించారు. ఆవిష్కరణ, సాంకేతిక దృఢత్వం, విస్తరణ సామర్థ్యం, ప్రాయోగిక ఉపయోగం వంటి ప్రమాణాల ఆధారంగా ప్రాజెక్టులను పరిశీలించి, నిపుణులు విశ్లేషణాత్మక సూచనలు అందించారు.

ఈ కార్యక్రమంలో కృత్రిమ మేధస్సు, మెషిన్ లెర్నింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ తదితర రంగాలకు చెందిన ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. ఉపకులపతి డా. జి. పర్థసారథి వర్మ మాట్లాడుతూ, అకాడమిక్ విద్యను ప్రాయోగిక అనుభవంతో మేళవించడం ద్వారా విద్యార్థులు నైపుణ్యంతో కూడిన వృత్తిపరులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. పరిశ్రమఅకాడమిక్ అనుసంధానాన్ని బలోపేతం చేస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో బృందభావన, అనువర్తిత అధ్యయనాన్ని మరింతగా ప్రోత్సహించిందని నిర్వాహకులు తెలిపారు.

## భారత్‌లో విస్తరణకు స్లోన్ సంకల్పం




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : అంతర్జాతీయ ప్లంబింగ్ పరిష్కారాల్లో అగ్రగామిగా నిలిచిన స్లోన్ వాల్వ్ కంపెనీ భారత్‌ను తన ప్రపంచ వ్యూహంలో కీలక భాగస్వామిగా ప్రకటించింది. దేశంలో తయారీ సామర్థ్యాల పెంపు, సాంకేతికత ఆధారిత నీటి సంరక్షణ పరిష్కారాలపై పెట్టుబడులు, అనుభవ కేంద్రం ద్వారా మార్కెట్ విస్తరణకు సంస్థ ప్రణాళికలు రూపొందించింది. ఇటీవల భారత్ పర్యటించిన సంస్థ అధ్యక్షుడు, ప్రధాన కార్యనిర్వాహణ అధికారి జిమ్ అలెన్ దేశ అభివృద్ధి వేగాన్ని ప్రశంసిస్తూ దీర్ఘకాలిక పెట్టుబడులకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.భారత్‌లోని ఆధునిక తయారీ కేంద్రం సంస్థకు ఆవిష్కరణ, ఉత్పత్తి రంగాల్లో ప్రధాన కేంద్రమైందని అలెన్ పేర్కొన్నారు. "ఇక్కడి ప్రమాణాలు, క్రమశిక్షణ స్పష్టంగా కనిపిస్తున్నాయి. అనుభవ కేంద్రం వినియోగదారులకు ప్రత్యక్ష అనుభూతిని అందిస్తోంది," అని అన్నారు. గృహ, వాణిజ్య, మౌలిక వసతుల రంగాల్లో విస్తరణకు భారత్ కీలకంగా మారుతుందని వెల్లడించారు. అంతర్జాతీయ సరఫరా గొలుసులో భారత్ పాత్ర మరింత బలపడనుందని స్పష్టం చేశారు.స్థిరాభివృద్ధి లక్ష్యాల దిశగా సంస్థ దృఢంగా అడుగులు వేస్తోందని, పర్యావరణ అనుకూల నిర్మాణ ప్రమాణాల్లో బంగారు స్థాయి గుర్తింపు పొందడం బాధ్యతాయుత దృక్పథానికి నిదర్శనమని అలెన్ తెలిపారు. నీటి వనరుల పరిరక్షణలో సాంకేతికత పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. సంస్థ ప్రధాన విక్రయ, మార్కెటింగ్ అధికారి పార్థివ్ అమీన్ మాట్లాడుతూ, అనుభవ కేంద్రం ద్వారా సలహాదారులు, రూపకర్తలు, అభివృద్ధి దారులు సంస్థ ఉత్పత్తులను సమగ్రంగా పరిశీలిస్తున్నారని చెప్పారు.స్లోన్ ఇండియా నిర్వహణ దర్శకుడు అనిల్ సాహ్ని ప్రకారం, యంత్రీకరణ, సాంకేతిక శిక్షణ, ప్రక్రియల మెరుగుదలపై పెట్టుబడులు కొనసాగుతున్నాయి. కొత్త ఉత్పత్తి శ్రేణులతో పాటు కొత్త విభాగాల్లో ప్రవేశించేందుకు సంస్థ సిద్ధమవుతోంది. ఆసియా, మధ్యప్రాచ్యం, ఆఫ్రికా దేశాలకు భారత్ వ్యూహాత్మక తయారీ కేంద్రంగా అవతరించనుందని సంస్థ స్పష్టం చేసింది.

## క్రాంప్టన్ లైట్స్‌తో ప్రతి స్థలం బ్రైట్, రైట్




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఆధునిక ఇళ్లలో లైటింగ్ పాత్రను కొత్త కోణంలో చూపిస్తూ క్రాంప్టన్ గ్రీవ్స్ కన్స్యూమర్ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ తన తాజా లైటింగ్ ప్రచారం 'క్రాంప్టన్ లైట్స్‌తో ప్రతి స్థలం బ్రైట్ ? రైట్'ను ప్రారంభించింది. ప్రతి గది, ప్రతి ప్రదేశానికి సరిపోయే విధంగా సరైన లైటింగ్‌ను ఎంపిక చేసుకోవాలనే అవగాహనను వినియోగదారుల్లో పెంపొందించడమే ఈ ప్రచార ప్రధాన లక్ష్యంగా సంస్థ వెల్లడించింది.

నేటి ఇళ్లలో లివింగ్ రూమ్, వంటగది, బెడ్‌రూమ్, అవుట్‌డోర్ ప్రాంతాలు అన్నీ భిన్నమైన అవసరాలను కలిగి ఉన్నప్పటికీ, లైటింగ్‌ను మాత్రం ఎక్కువగా ప్రకాశంతోనే కొలుస్తున్నారని క్రాంప్టన్ పేర్కొంది. నిజానికి సరైన లైటింగ్ అనేది కేవలం ఎక్కువ వెలుతురు కాకుండా, ఆ స్థల ఉద్దేశ్యానికి తగ్గ ప్రకాశం, రంగు, దిశ ఉండాలని ఈ ప్రచారం ద్వారా స్పష్టంచేస్తోంది. ఒకే రకమైన లైటింగ్ అన్న భావనను దాటి, 'బ్రైట్ ? రైట్' ఆలోచనను వినియోగదారులకు చేరవేయడం లక్ష్యంగా పెట్టుకుంది.ఈ సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేయడానికి డిజిటల్, ప్రింట్, సినిమా, అవుట్‌డోర్ ప్రకటనలు, ఇన్ఫ్లుయెన్సర్ భాగస్వామ్యాలతో పాటు దక్షిణ భారతదేశంలోని కీలక విమానాశ్రయాల్లో లార్జ్–ఫార్మాట్ బ్రాండింగ్‌ను చేపడుతోంది. అలాగే ఇండోర్, అవుట్‌డోర్ అవసరాలకు అనుగుణంగా రూపొందించిన క్రాంప్టన్ సమగ్ర లైటింగ్ ఉత్పత్తుల శ్రేణిని ఈ ప్రచారం ముందుకు తెస్తోంది. ఈ సందర్భంగా సంస్థ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ తన్మయ్ ప్రస్టీ మాట్లాడుతూ, నేటి ఇళ్లు కేవలం నివాస స్థలాలు మాత్రమే కాకుండా కార్యాలయాలు, వినోద కేంద్రాలు, విశ్రాంతి ప్రదేశాలుగా మారాయని తెలిపారు. అందుకే ప్రతి స్థలానికి సరిపోయే లైటింగ్‌ను ఎంపిక చేసుకోవాలని వినియోగదారులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. జనరేటివ్ ఏఐతో రూపొందించిన ప్రత్యేక లఘు చిత్రంతో ఈ ప్రచారం సందేశాన్ని మరింత ప్రభావవంతంగా చేరవేస్తూ, ఆధునిక భారతీయ ఇళ్లలో సౌకర్యం, అనుభూతిని మెరుగుపరచడమే క్రాంప్టన్ లక్ష్యమని సంస్థ స్పష్టం చేసింది.